


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 20, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు


## తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన అభయ్ వ్యక్తిగతమే.. మావోయిస్టు పార్టీకి సంబంధం లేదు..



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

9/19/2025

కామ్రేడ్ సోనూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ఇచ్చిన ఇచ్చిన తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన సోనూ వ్యక్తిగత అభిప్రాయమే గాని పార్టీ నిర్ణయం కాదు.

ప్రియమైన ప్రజలారా!

### తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: గత నాలుగు రోజుల క్రితం మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి సోను అలియాస్ అభయ్ పేరుతో మీడియాకు వచ్చిన తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన సోను వ్యక్తిగత అభిప్రాయమని, మావోయిస్టు పార్టీ నిర్ణయం కాదని భారత కమ్యూ నిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో వివరించారు.

2లో



# అంగట్లో సరకైన.. అంగన్వాడీ కోడిగుడ్లు..

**వైన్‌షాపు, పర్మిట్ రూం, బెల్ట్ షాపుల్లో అంగన్వాడీ గుడ్లు ప్రత్యేక్షం.. అమ్మిందేవరు..? ఎన్ని సెంటర్‌కెళ్ల వస్తున్నాయి.. అధికారులకు తెలిసే జరుగుతుందా..?**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారులకు ఆ కేంద్రం పరిధిలోని గర్బవతులు, బాలింతలకు అంగన్వాడీ టీచర్లు, అశావర్కర్లు, గుర్తించిన వారికి అంగన్వాడీ కేంద్రాలకు సంఖ్య పరంగా ప్రభుత్వం వారికి పౌష్టికాహారం అందించాలన్న దృడ సంకల్పంతో ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్న అంగన్వాడీ సెంటర్‌లకు సరిపడ సరుకులను పంపిణీ చేస్తున్నది. మండల విధ్యాశాఖ అధికారులు అంగన్వాడీ సూపర్ వైజర్లు, సిడిపివో పర్యవేక్షణ లేకపోవడంతో హుజురాబాద్ మండలంలో అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన కొడిగుడ్లు, ఇతర నిత్యవసర సరుకులు అంగట్లో అమ్ముకుం టున్నారు. దీనికి ప్రత్యేక్ష సాక్షం హుజురా బాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్‌లో బ్రాండ్‌షాపు పక్కన ఉన్న పర్మిట్ రూం, మరో బెల్ట్‌షాపులో అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన గుడ్లపై ప్రభుత్వ ముద్ర ముద్రించి ఉన్న నాలుగు కేసుల గుడ్లను మందుబాబులకు స్టఫ్‌గా అమ్లేట్‌లు వేసి, అమ్ముతున్న సంఘటన హుజురాబాద్ పట్టణంలో వెలుగు చూసింది.

2లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

**అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి.. కలెక్టర్ సత్యప్రసాద్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు తరగతి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుశుక్రవారం జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో పంచాయతీ రాజ్ శాఖ, క్లస్టర్ అధికారులు, సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షించారు. సమీక్షలో గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వివరాలను కలెక్టర్‌కు అధికారులు వివరించారు.

2లో



## నేరస్థులకు శిక్ష పడేలా సమన్వయంతో కృషి చేయాలి..

2లో

**సిపి గౌస్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో కృషి చేయాలని సిపి గౌస్ ఆలం పిలుపునిచ్చారు. పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగం పనితీరును సమీక్షించేందుకు జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమన్వయ సమావేశం గౌస్ ఆలం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.

# తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన అభయ్ వ్యక్తిగతమే.. మావోయిస్టు పార్టీకి సంబంధం లేదు..

తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** గత నాలుగు రోజుల క్రితం మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి సోను అలియాస్ అభయ్ పేరుతో మీడియాకు వచ్చిన తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన సోను వ్యక్తిగత అభిప్రాయమని, మావోయిస్టు పార్టీ నిర్ణయం కాదని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో వివరించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ విప్లవోద్యమ నిర్మూలనకు ఎప్పటినుండో అనేక పథకాలు ఏర్పాటు చేసుకుని, అమలు జరుపుతుందని, అందులో భాగంగానే 2024 జనవరి నుండి ఆపరేషన్ కగార్ పేరుతో పెద్ద స్థాయి యుద్ధ చర్యలతో మావోయిస్టు పార్టీలోని నాయకత్వాన్ని క్యాడర్‌లను ప్రజలను నిర్మూలించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదని ఆయన లేఖలో పేర్కొన్నారు. 2025 మార్చిలో కొంత మంది ప్రజాస్వామిక మేధావులు పీస్ డైలగ్ కమిటీగా ఏర్పడి, ప్రభుత్వానికి, మావోయిస్టు పార్టీకి మధ్య శాంతి చర్చలు జరగాలనే ప్రతిపాదనలను చేసిందని, ఆ ప్రతిపాదనలను కేంద్ర మావోయిస్టు కమిటీ అప్పటి పరిస్థితిని వివరిస్తూ కుంబింగ్‌లు, హత్యకాండ ఆపాలని, కొత్త పోలీస్ క్యాంపుల నిర్మాణం నిలుపుదల చేయాలని శాంతియుత వాతావరణంలో చర్చలు జరపాలనే విషయాన్ని కేంద్ర కమిటీ ప్రకటించిందని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సడలింపులు లేకుండా యదావిధిగా యుద్ధ చర్యలను కొనసాగిస్తున్నదని జగన్ లేఖలో అన్నారు. కేంద్ర హోంమంత్రి బాహటంగానే 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామనే విషయాన్ని పదే పదే ప్రకటించిన విషయాన్ని జగన్ లేఖలో గుర్తుచేసారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో ప్రజాసంఘాలు, ప్రజలు కగార్ నిలుపుదల చేయాలని ఆందోళన చేసిన విషయాన్ని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది మేధావులు, ప్రజాసంఘాలు ప్రముఖులు విజ్ఞప్తులు చేసిన ఫలితం లేకపోయిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కగార్ యుద్ధ కాండను ఆపాలని, పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికి బిజెపి ప్రభుత్వం దాడుల కొనసాగింపు ఆపలేదన్నారు. ఈ క్రమంలోనే దండకారణ్యంలో దాడులు, తీవ్రంతం కాగా, మే 21న జరిగిన దాడులలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న టీంపై దాడి జరగగా, ప్రధాన కార్యదర్శితో సహ 28మంది కామ్రేడ్స్ అమరులయ్యారని, జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో జరిగిన సంఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్, గాజర్ల రవి, మోడం బాలకృష్ణ, పర్వేజ్ సారన్‌లు అమరులయ్యారని, రాష్ట్ర కమిటీ సభ్యులు అమరులయ్యారని జగన్ లేఖలో తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఉదయ్, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, చంద్రహాస్ పలువురు అమరులయ్యారని, మరికొంత మంది జిల్లా కమిటీ సభ్యులు అమరులయ్యారని, కొన్ని పరిస్థితుల్లో కొంత మంది రాష్ట్ర కమిటీ కింది స్థాయి సభ్యులు అనారోగ్య సమస్యల రిత్యా పార్టీ అనుమతితో సరెండర్ అయ్యారని జగన్ తన లేఖలో వివరించారు. దేశ వ్యాప్తంగా కగార్‌ను నిలుపుదల చేయాలని ఆందోళన చేసినప్పటికి బిజెపి ప్రజలకు వ్యతిరేకంగా తన హింసను కనసాగిస్తున్నాదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చించేది లేదని, ఆయుదాల విడిచి సరెండర్ కావాలని పదే పదే బిజెపి నాయకులు ప్రకటించిన విషయాన్ని లేఖలో వివరించారు. మరో పక్క బిజెపి తన హత్యకాండను యధావిధిగా కొనసాగిస్తుందన్నారు. ఇలా ఉండగా, మాకు నెలరోజుల సమయం ఇవ్వాలని అడగడం అనాలోచిత చర్యఅని, కేంద్ర కమిటీ సభ్యుడైన కామ్రెడ్ సోను సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని లేఖలో పేర్కొనడం సరైంది కాదని జగన్ లేఖలో పేర్కొన్నారు. పార్టీలో ఎక్కడెక్కడో సుదీర్ఘంగా ఉన్న పార్టీలోని నాయకులతో, కార్యకర్తలతో వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని నెల రోజుల వ్యవధి కావాలని పార్టీ కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఈమెయిల్ అడ్రస్‌కు పంపాలని కోరుతూ, ప్రకటన ఇవ్వడం, ప్రకటించడం ఈ ఏ పద్ధతి అనలో అర్థం కావడం లేదు అని జగన్ లేఖలో వివరించారు. ఉద్యమాలు విడిచి ముఖ్య దారులు కలిసి లీగలగా పనిచేయదలుచుకున్నప్పుడు పార్టీ కమిటీలో చర్చించి, అనుమతి పొందవచ్చు. తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పార్టీ ఛానల్‌లో పంపించి ఉంటే తన ప్రశ్నకు జవాబు దొరికేవి. అల చేయకపోగా, ఇటువంటి కీలక విషయాన్ని బహిరంగంగా ప్రకటించడం ద్వారా మావోయిస్టు పార్టీ శ్రేణుల్లో విప్లవ శిబిరంలోను గందరగోళం తలెత్తుతుంది. అభయ్ అనుసరించిన పద్ధతి ఉద్యమానికి ఉపయోగపడకపోగా, నష్టం చేస్తుందని జగన్ తన లేఖలో క్లుప్తంగా పేర్కొన్నారు. నేడు దేశంలోని ఏ పార్టీ అయిన ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కారించాలని ఎవరు అలా చేయరు.. అటువంటిది రహస్య పార్టీ కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ తీవ్రమైన దమనకాండ జరుగుతున్న ఈ పరిస్థితుల్లో ఆలోచించే వాళ్లు ఇలా చేయరు. నేడు పార్టీలో పై స్థాయి నుండి కింది స్థాయి వరకు ఎదుర్కోంటున్న సమస్య మీద అందరు తీవ్రంగానే ఆలోచిస్తున్నారు. అనవసరంగా నష్టపోవాలని ఎవరు కోరుకోవడం లేదు. ఈ సమస్యకు పరిష్కారం ఏవిధంగా బహిరంగ ప్రకటనలతో అయ్యేది కాదు.. ఒక భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు జరుగుతున్నాయని అర్థం చేసుకోవాలి. ఇంత జటిలమైన సమస్యకు ఇప్పటికిప్పుడే పరిష్కారం దొరకకపోవచ్చని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ లేఖలో వివరించారు. 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌లు అమలు జరపడమే పార్టీ తక్షణ కర్తవ్యం. నేడు పాలస్తీన విషయంలో మారణకాండ ఎలా జరుగుతున్నదో.. ప్రపంచ వ్యాప్తంగా అర్థం అవుతుంది. ఇలాంటి వ్యక్తిగత అభిప్రాయ పద్ధతులు ఉద్యమానికి నష్టం కల్గించేవే కానీ, ప్రయోజనం ఏ మాత్రం ఉండవని ఆ ప్రకటన పార్టీ అధికార ప్రకటన కాదని జగన్ లేఖలో పేర్కొన్నారు. విప్లవ శిబిరం మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు ఆ ప్రకటనను అదికారక ప్రకటనగా గుర్తించాల్సి న అవసరంలేదని, ఆ ప్రకటనతో గందరగోళం పడవల్సి న అవసరం లేదని బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రతరం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ తన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు.

# అంగట్లో సరకైన.. అంగన్వాడీ కోడిగుడ్లు..

బ్రాండ్‌షాపు పర్మిట్ రూంలు..

బెల్ట్ షాపుల్లో అంగన్వాడీ గుడ్లు ప్రత్యేక్షం..

అమ్మిందెవరు..? ఎన్ని సెంటర్‌కెళ్లి వస్తున్నాయి.. అధికారులకు తెలిసే జరుగుతుందా..?

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారులకు ఆ కేంద్రం పరిధిలోని గర్భవతులు, బాలింతలకు అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గుర్తించిన వారికి అంగన్వాడీ కేంద్రాలకు సంఖ్య పరంగా ప్రభుత్వం వారికి పౌష్టికాహారం అందించాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్న అంగన్వాడీ సెంటర్‌లకు సరిపడ సరుకులను పంపిణీ చేస్తున్నది. మండల విద్యాశాఖ అధికారులు అంగన్వాడీ సూపర్ వైజర్లు, సిడిపివో పర్యవేక్షణ లేకపోవడంతో హుజురాబాద్ మండలంలో అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన కోడిగుడ్లు, ఇతర నిత్యవసర సరుకులు అంగట్లో అమ్ముకుంటున్నారు. దీనికి ప్రత్యేక్ష సాక్షం హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్‌లో బ్రాండ్‌షాపు పక్కన ఉన్న పర్మిట్ రూం, మరో బెల్ట్‌షాపులో అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన గుడ్లపై ప్రభుత్వ ముద్ర ముద్రించి ఉన్న నాలుగు కేసుల గుడ్లను మందుబాబులకు స్టఫ్‌గా ఆమ్లేట్‌లు వేసి, అమ్ముతున్న సంఘటన హుజురాబాద్ పట్టణంలో వెలుగు చూసింది. పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు చెందవల్సిన గుడ్లు పర్మిట్ కేంద్రాలకు, బెల్ట్‌షాపులకు ఎక్కడి నుండి వస్తున్నాయి..? పట్టణంలోని అంగన్వాడీ సెంటర్‌ల గుడ్లా..? మండలంలోని గ్రామాలలో నడుస్తున్న సెంటర్‌ల నుండి వస్తున్నాయా..? వారిని కట్టడిచేసే వారు లేక అంగన్వాడీ సొమ్ము అంగట్లో సరుకుగా మారిపోయింది. పర్మిట్ రూంలలో గుడ్లు ప్రత్యేక్షం అవడంతో పిల్లల తల్లిదండ్రులు వాటిని చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల సంఖ్యకూడా తప్పుల తడకగా నమోదు చేస్తున్నారని, పిల్లలు లేకున్న రిజిస్టర్‌లో హెచ్చుతగ్గులు చూపుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తనిఖీలు కరువవడంతో ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ పరిధిలోని గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకు వారికి పౌష్టికాహారం అందించవల్సి ఉంటుంది. ఇంత పెద్ద మొత్తంలో అంగన్వాడీ కేంద్రాలకు జారీ చేసిన గుడ్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారంటే.. మహిళలకు ఇవ్వవల్సిన గుడ్లు సైతం.. అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది అమ్ముకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. ఇంత తతగం జరుగుతుంది అంటే.. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే బహిరంగ కేంద్రాలలో అమ్మకాలు జరగడం, అధికారులకు తెలిసి జరుగుతుందా..? అంగన్వాడీ నిర్వాహకుల చేతుల మీదుగా జరుగుతుందా..? న్యాయ విచారణ జరిపి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు డిమాండ్ చేస్తున్నారు. ముందుగా పర్మిట్‌రూంకు, బెల్ట్‌షాపుకు గుడ్లు తీసుకువచ్చి విక్రయించింది ఎవరు..? పిల్లల పొట్టకొట్టి గర్భిణీ స్త్రీలు, బాలింతల నోళ్లు కొట్టి ఈ అక్రమ సంపాదనకు తెరలేపిన అధికారులు ఎవరు..? కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమగ్ర న్యాయ విచారణ జరిపి చర్యలు చేపట్టాలని హుజురాబాద్ పట్టణంలోని చిన్నారుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### సిడిపివో వివరణ..

హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్‌లో బ్రాంది షాపు పక్కన ఉన్న పర్మిట్ రూంలో అంగన్వాడీ గుడ్లు విక్రయించిన సంఘటన తన దృష్టికి రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేయడం జరిగింది, రంగాపూర్ గ్రామం నుండి ఇక్కడికి గుడ్లు వచ్చినట్లు తెలిసింది. దీనిపై సమగ్ర న్యాయ విచారణ జరుగుతుంది. మిగతా వివరాలు తదుపరి వెల్లడిస్తానని సిడిపివో సుగుణ విలేకరులకు వెల్లడించారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

# పురోగతి సాధించాలి

అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి .. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఇందిరమ్మ ఇ నిర్మాణాలు తరగతి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుశుక్రవారం జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో పంచాయతీ రాజ్ శాఖ, క్లస్టర్ అధికారులు, సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షించారు. సమీక్షలో గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వివరాలను కలెక్టర్‌కు అధికారులు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 10775 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 7261 మార్కౌట్ చేయగా 2569 బేస్మెంట్ స్థాయిలో 428 గోడల నిర్మాణం వరకు 165 స్లాబ్ దశకు రాగ ఒక ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకుందని కలెక్టర్ కు అధికారులు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పనులు పూర్తయిన సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ వారిగా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. పనులలో సమస్యల గురించి అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ఇందిరమ్మ కమిటీలను సమన్వయం చేసుకుంటూ పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు. నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు తెలుపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై పనులు ప్రారంభించనట్లయితే అర్హులైన ఇతరులకు ఇండ్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు. జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ నుండి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఉచిత ఇసుక లభిస్తుందని అవసరమైన లబ్ధిదారులకు ఇసుక బజారు గురించి వివరించి నిర్మాణాలకు ఉచిత ఇసుక పొందేలా సూచించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన పరిధిలోనే 400600 చదరపు అడుగుల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు తెలపాలన్నారు. బిల్లుల్లో జాప్యం, ఇతర సమస్యలుంటే పంచాయతీ కార్యదర్శుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మేస్త్రి, కూలీల కొరత లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని అవగాహనా కల్పించాలన్నారు. గ్రామాల్లోని లబ్ధిదారుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకొని నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్టుపెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్, శ్రీనివాస్, హౌసింగ్ పిడి ప్రసాద్, డిపివో మదన్మోహన్, ఎంపిడివో లు, ఎంపివో లు, క్లస్టర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేరస్థులకు శిక్ష పడేలా

# సమన్వయంతో కృషి చేయాలి : సిపి గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో కృషి చేయాలని సిపి గౌస్ ఆలం పిలుపునిచ్చారు. పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగం పనితీరును సమీక్షించేందుకు జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమన్వయ సమావేశం గౌస్ ఆలం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు అవసరమయిన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన చట్టాలకనుగుణంగా నేరాల కు శిక్షలు పడేలా సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. నేరం చేస్తే నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ నెల 13న జరిగిన లోక్ అదాలత్‌లో 3130 కేసులను పరిష్కరించినందుకు అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకట రమణ, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ డి శరత్, అడిషనల్ పీపీ లు జి లక్ష్మణ్ , రంజిత్ కుమార్ , వీరాస్వామి లతో పాటు ఏపీపీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్ తిరుమల్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును చేదించిన జగిత్యాల రూరల్ పోలీసులు

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన

### జగిత్యాల డీఎస్పీ డి.రఘుచందర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగంపల్లి గ్రామంలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు కు సంబంధించి నిందితుడి ని పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ డి.సుధాకర్ పర్యవేక్షణలో రూరల్ ఎస్సై యన్.సదాకర్ తో సహా నాలుగు టీం లను ఏర్పాటు చేసి వెతికే క్రమంలో నిందితుడిని పట్టుకొని శుక్రవారం రోజున రిమాండ్ కు తరలించారు వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ళ గంగన్న 69 సంవత్సరాలు అనునతని తల్లి నేరెళ్ళ లచవ్వ 85 ఆరోగ్యం బాగా లేకపోవడంతో 2025న సెప్టెంబర్ 18 ఉదయం సమయంలో సంగంపల్లి గ్రామంలోని ఆర్ఎంపి దగ్గరకు వెళ్ళి డాక్టర్ ను తీసుకరవడానికి వెళ్లిన సమయంలో తన తల్లి ఒక్కతే ఉండడాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోని వరండాలో పడుకున్న తన తల్లి దగ్గర కు వెళ్ళి మెడలో నుండి తులం నర బంగారు కుతి కట్టు తెంపుకొని బండి మీద పారిపోయాడని ఇచ్చిన పిర్యాదు తో కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు,ధర్మపురి హైవేలో పొలాస స్టేజి



వద్ద వెహికల్స్ చెక్ చేస్తూ ఉండగా పోలీస్ పోలీసులను చూసి పారిపోతున్న అనుమానితుడు హబ్సీపూర్ గ్రామానికి చెందిన మన్నే గంగరాజం 44 ను పట్టుకొని విచారించగా విచారణలో అతని వద్ద నుండి తులం నర బంగారు కుతి కట్టు తోపాటు హీరో హోండా ప్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్ ను రెడ్మి మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును చేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన జగిత్యాల రూరల్ సీఐ డి.సుధాకర్ ఎస్సై ఎన్.సధాకర్ ఏఎస్ఐ మరి.సత్తయ్య పిసిలు బి.రవీందర్,ఎం.శ్రీనివాస్ ఏ.మోహన్ ఎస్.రమేష్ ఎన్ శ్రీనివాస్ ఆర్. గంగాధర్ బి. సుమన్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## పోలేరమ్మ ఆలయంలో చోరీ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణ శివారు వట్టివాగు ప్రాంతంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ శుక్రవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే..పోలేరమ్మ ఆలయంలోని సీసీ కెమెరాలను దొంగలు ధ్వంసం చేసి,అమ్మవారి విగ్రహంపై ఉన్న వెండి పట్టగొలుసులు, బంగారు ముక్కు పుడక,బొట్టు బిళ్లను ఎత్తుకెళ్లినట్లు స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ తెలిపారు.ఈవిషయమై మెటుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కాగా ఇదే ఆలయంలో చోరీ జరగడం ఇది ఐదవసారి అని స్వర్ణకార సంఘం నాయకులు అన్నారు.

## ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### -ఇంటర్మీడియట్ శాఖపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని, ప్రతి విద్యార్థిపై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఇంటర్మీడియట్ శాఖపై సంబంధిత అధికారులు, అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జూనియర్ కళాశాలకు విద్యార్థుల హాజరు రెగ్యులర్గా పర్యవేంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, టీజీ డబ్ల్యూఐ డిసి ఈఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కూడలిలో మానవ హారం

గోదావరిఖని, ప్రభాతవార్త:

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం టి జంక్షన్ వద్ద అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సాగర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ సరిత, వార్డు అధికారులు, మెప్మా సిఓలు ఊర్మిళ, ప్రియ దర్శిని, శ్వేత, శమంత, ఆర్పిలు,జవాన్లు పాల్గొన్నారు.

## 11వ గనిలో స్వచ్ఛతా పక్వాడా

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మల్లేష్, స్టాట కంట్రోల్ ఆఫీసర్ వసీం అక్రం, సంక్షేమాధికారి రవీందర్, ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## 4 ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు ధర్నా

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ఏఐటీయుసి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయకులు మాట్లాడుతూ సింగరేణి సాధించిన లాభాలను ప్రకటించి, కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్ట్రక్చర్ మీటింగ్లలో ఒప్పుకున్న సమస్యలపై సూర్కులర్లు వెంటనే ఇవ్వాలని, కొత్తగా ఇచ్చిన సూర్కులర్ను రద్దు చేసి పాత పద్దతిలో సర్వేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను ఏరియా వైస్గా నింపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కె.రాజారత్నం, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు అన్నారావు, మహేందర్, సంపత్, తిరుపతి, మహేందర్, రాజు, నారాయణ, శంకర్, రాజసాగర్, కుమారస్వామి తదితరులున్నారు.

## రామగుండంను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వామ్యులు కావాలి

### -రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ కోరారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం 7 స్వచ్ఛ ఆటోలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రెసిడెన్సియల్ వెల్ఫేర్ సొసైటీలు ఏర్పాటు చేసుకొని సమష్టిగా కృషి చేసి తమ ప్రాంతాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. చెత్త బయట పడ వేయకుండా ఇంటి డబ్బాలో వేసి మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. ఇన్ఛార్జి కమిషనర్ అరుణశ్రీ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.58 లక్షలు వెచ్చించి 7 ఆటోలను కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఇఇ పివి.రామన్ తదితరులున్నారు.

## మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునికి జైలు శిక్ష

కోరుట్ల (కథలాపూర్), ప్రభాతవార్త :

కథలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన బాలే మల్లేష్ అనే వ్యక్తి మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు నిందితుని పై 2020 సంవత్సరంలో అప్పటి ఎస్సై రాజప్రమీల కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో ఎస్సై చార్జీ షీట్ దాఖలు చేయగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి పావని నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ. 1వెయ్యి జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.

## కారుకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన లోకిని ప్రశాంత్ టొయోట గ్లాంజా కారు కు పెట్రోల్ పోసి నిప్పంటించడంతో కాలిపోయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన లోకిని ప్రశాంత్ సొంతంగా కారు కొనుగోలు చేసి కారు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే తన కారు ను ఇంటి ముందు ఉంచి పడుకున్నాడు. అర్ధరాత్రి 2:00 గంటలకు కారు అలారం మోగడంతో బయటకు వచ్చి చూడగా మంటల్లో కాలిపోతుంది. ప్రశాంత్ వెంటనే మంటలను ఆర్పివేశాడు.కానీ అప్పటికే కారు లోపల మొత్తం కాలిపోయింది. పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ.10 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. కారును తగలబెట్టిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. బాలుడికి గాయాలు

బీర్ పూర్, ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తుంగూరు గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా బాలుడికి గాయాలైనాయి. వివరాలు లోకి వెళితే జగిత్యాల నుండి జన్నారం వైపు వెళ్తున్న కారు మరియు రేకులపల్లి నుండి తుంగూరు వైపు బైక్ పై వస్తున్న దూసముడి రమేష్, అతని తమ్ముని కుమారుడు తుంగూరు వైపు వస్తుండగా తుంగూరు కోల్వాయి మధ్యలో రెండు వాహనాలు ఢీకొనగా , వెనుక నుండి వస్తున్న ట్రాలీ వాహనం రమేష్ పడిపోయి ప్రమాదంలో అక్కడికక్కడే మరణించగా, చిన్న బాలునికి గాయాలు అయినట్టు తెలిపారు. గాయాలైన బాలుని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు ఎస్.ఐ రాజు తెలిపారు. మృతదేహాన్ని పోస్టార్టం తరలించి కేసుకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ రాజు తెలిపారు.

## దమ్మన్నపేట గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా 15 రోజులపాటు బిజెపి నేతలు సేవా పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో బిజెపి అధ్యక్షులు చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామ పంచాయతీ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పలుచోట్ల చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ దశరథ్ రెడ్డి పోరుమల్ల తాజా మాజీ సర్పంచ్ తౌటి తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, తొగరి లక్ష్మీపతి,రాచార్ల హనుమండ్లు, రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి, జింక మధు, బద్దం సాయి రెడ్డి, మాచాపూర్ రఘు, వల్లంపల్లి రఘు, కుంట శ్రీనివాస్, ఆదే రమేష్, మహేష్, గోస్కి మధు,యస్ రవి, గ్రామస్తులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరుట్ల పురపాలక సంఘం లో స్వచ్ఛోత్సవ్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బస్టాండ్ దగ్గర గల ప్రజా మరుగుదొడ్లను పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు శుభ్రపరచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించబడుతుందన్నారు. పట్టణంలోని యువకులు, స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ,అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధుయాష్కిని పరామర్శించిన జువ్వాడి కృష్ణా రావు

కోరుట్ల, ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు హైదరాబాద్ లోని మధు యాష్కి స్వగృహంలో శుక్రవారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధు యాష్కి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జువ్వాడి ఆశ్రీత్ రావు తదితరులు పాల్గొన్నారు

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు

కోరుట్ల, ప్రభాతవార్త :



మెట్రో పాలిటన్ సిటీ క్రిమినల్ కోర్టులో, నాగర్ కర్నూలు కోర్టు ఆవరణలో న్యాయవాదులపై దాడిని నిరసిస్తూ శుక్రవారం కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. చట్టానికి, కోర్టుకు, కక్షీదారులకు న్యాయవాది వారధిగా విధులు నిర్వహిస్తుంటారని, అలాంటి న్యాయవాదులపైన భౌతిక దాడికి పాల్పడటం అనేది చట్టరీత్యా నేరమన్నారు. భవిష్యత్ లో ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడితే కఠినంగా వ్యవహరి స్తామని హెచ్చరించారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం అమలు లోనికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఉపాధ్యకులు కస్తూరి రమేష్, సీనియర్ ఈసి సభ్యులు కడకుంట్ల సదాశివ రాజు, గోనె సదానంద నేత, తన్నీరు శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, రాజశేఖర్, సుతారి నవీన్, వివేక్, ఉమ, అనిల్, రాము, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఖోఖో జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైన కేరళ స్కూల్ విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలో ని కేరళ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ. బారీ తెలిపారు. ఇటీవల కోరుట్ల మండల స్థాయిలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 లో కేరళ హై స్కూల్ కు చెందిన జె రేవంత్, మహమ్మద్ అర్స లాల్ విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్ కి ఎన్నికయ్యారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ. భారీ ప్రిన్సిపాల్ సెలినా బారీ, చైర్మన్ ఎం ఎ. హాది, ఉపాధ్యాయులు అభినందించారు.

## సబ్బండ వర్గాలకే రాజ్యం రావాలి - డా. విశారదన్ మహారాజు

భీమారం, ప్రభాతవార్త :

రాష్ట్ర రాజకీయాలలో రెడ్డి, కమ్మ, దొర వర్గాల ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కానీ రాష్ట్రంలో 92!! సబ్బండ వర్గాలు మాత్రం నలుగుతున్నాయని డాక్టర్ విశారదన్ మహారాజు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూరాజ్యం పాలించే హక్కు, భూములు, పరిశ్రమలు అన్నీ అగ్రకులాల వశమే ఉన్నాయని, చైనా వంటి దేశాలలో లక్షలాది మహిళలు ఫోన్లు, టీవీలు, ఏసీలు తయారు చేస్తుంటే, మన సబ్బండ మహిళలు మాత్రం బీడీలు తిప్పడం, వ్యవసాయ కూలి కష్టాలు చేయడం తప్ప వేరే మార్గం లేకుండా పోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఒక్కటై పోరాడితేనే రాజ్యాన్ని సాధించవచ్చని, రాజ్యం వచ్చిన తర్వాత 50 లక్షల ఎకరాల భూమిని పంచుతామన్నారు. "సమ్మక్క, సారక్క, సర్దార్ పాపాయి లాంటి సబ్బండ వర్గాల వీరులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాకారం అవుతుందని డా. విశారదన్ మహారాజు పిలుపునిచ్చారు.



# కోరుట్ల వార్త



## నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని వెంకట్రావుపేట, ఈదుల లింగంపేట, గోవిందారం గ్రామాల్లో నూతన వ్యవసాయ విద్యుత్ నియంత్రికలను విద్యుత్ ఏడిఈ రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా 100 కే వి ఏ, 63 కే వి ఏ, 25 కే వి ఏ అదనపు విద్యుత్ నియంత్రికల ఏర్పాటు చేసి రైతులకు విద్యుత్ సూచనలు చేసామన్నారు. కెపాసిటర్ వలన కలిగే ప్రయోజనాలు, అధిక లోడు సమస్య పరిష్కారం చేసిన విద్యుత్ శాఖకు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమం లి ఎఈ అశోక్, సబ్ ఇంజనీర్ హరి ప్రసాద్, సిబ్బంది యూసుఫ్, లింబయ్య, సంపత్, రంజిత్, జలంధర్, రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన మేడిపల్లి మండల స్థాయి ఆటల పోటీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించి పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థుల అథ్లెటిక్ పోటీలలో మేడిపల్లి, వల్లంపల్లి, కల్వకోట, పోరుమల్ల గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మీనారాయణ గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఏజిఎఫ్ కన్వీనర్ పుష్పలత, పిడి నిరంజన్, లక్ష్మణ్, పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన మేడిపల్లి మండల స్థాయి ఆటల పోటీలు



**మేడిపల్లి, ప్రభాతవార్త :** గురుకుల పాఠశాల ఆవరణంలో నిర్వహించి పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థుల. అథ్లెటిక్ పోటీలలో మేడిపల్లి,వల్లంపల్లి,కల్వకోట, పోరుమల్ల అలాగే గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికిఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్సై శ్రీధర్ రెడ్డి ఎంఈఓ లక్ష్మీ నారాయణ హాజరై గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఏ జి ఎఫ్ కన్వీనర్ పుష్పలత, పిడి నిరంజన్, లక్ష్మణ్ అన్ని పాఠశాలల వ్యామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోటరీ,ఆపి లాంటి సంస్థలందిస్తున్న వైద్య శిబిరాలు ప్రజలకెంతో ఉపయోగకరం

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

రాయికల్ ప్రభాతవార్త:

ప్రభుత్వం పెద్దన్నలా వ్యవహరిస్తుండగా, రోటరీ,ఆపి లాంటి స్వచ్ఛందసంస్థలందిస్తున్న వైద్య శిభిరాలు ప్రజలకెంతగానో ఉపయోగపడుతు న్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని శుక్రవారం ఉదయం 1130 గంటల ప్రాంతంలో ప్రారంభించి,పరీక్షల సరళిని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరంలో సుమారు 100 మందికిపైగా మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోగా, 9 మందికి మామోగ్రఫీ పరీక్షలు, నలుగురికి ఎక్స్ రే పరీక్షలు, ఇద్దరు మహిళలకు పాప్ స్మెర్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ...రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం,ముందస్తు పరీక్షలు ఉత్తమం అన్నారు. ప్రజలు రోజు వారీ జీవన విధానం,వ్యాయామం, వాకింగ్ ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. మూఢనమ్మకాలు నమ్మవద్దనీ, సైన్స్ ను నమ్మి ముందస్తు చికిత్స ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యం అన్నారు.. ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. ప్రధానంగా మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే, సమాజం, కుటుంభం బాగుంటుందన్నారు. కాగా, 4 దశాబ్దాలుగా




రోటరీ క్లబ్ సేవలు అందిస్తుందన్నారు. జగిత్యాల పట్టణంలో మొదటి పార్కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోలియో నివారణలో రోటరీ క్లబ్ క్రియాశీలక పాత్ర వహించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఒమేగా హాస్పిటల్ వైద్యులు, కాన్సర్ వ్యాధి నిపుణులు డా.అమర్ నాథ్, డా. సుప్రీత్ రెడ్డి(ఎం.బి.బి.ఎస్), రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం,ఎంపీడీఓ చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్,తహసీల్దార్ నాగార్జున,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, రాయికల్ హాస్పిటల్ సూపరిండెంట్ డా. శశికాంత్ రెడ్డి, డా. ఒడ్నాల రజిత,డా.రంగనాథ్, గన్నె రాజిరెడ్డి,నాయకులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెస్ పోటీలు ప్రారంభం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని అకడమిక్ హైట్ స్కూల్లో జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 14 మరియు అండర్ 17బాల బాలికల చెస్ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ ను శుక్రవారం ప్రారంభించారు. జిల్లా క్రీడా కార్యదర్శి చక్రధర్ రావు మాట్లాడుతూ ఈ పోటీల్లో 380మంది బాల బాలికలు పాల్గొనడంతో పాటు ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా చెస్ పోటీల్లో పాల్గంటారని తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు అతిత్యమిచ్చిన అకడమిక్ పాఠశాల కరస్పాండెంట్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని మళ్ళీ ఏ క్రీడలు నిర్వహించిన నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ జీవన్ రెడ్డి జీవన్జిల్లా పేట అధ్యక్షులు విశ్వప్రసాద్,చెస్ కన్వీనర్ అంజయ్య, పిడి లు శ్రీనివాస్, నాయక్, కృష్ణప్రసాద్, రాజమల్లయ్య, కోటేశ్వరరావు, వెంకట్ లక్షీ ్మ,జమున,భాస్కర్, రవి,నవీన్,అరుణ్,విజయ,దయాకర్, గంగా సాగర్ లు పాల్గొన్నారు..

## కొలనూరులో ప్రమాదవశాత్తు సెలూన్ షాప్ దగ్ధం

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని సెలూన్ షాప్ దద్దమైన సంఘటన కొలనూరులో జరిగింది శుక్రవారం గ్రామానికి చెందిన ముత్యాల సదయ్య మధ్యాహ్నం సమ యంలో షాపు బంద్ చేసుకొని ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి అనుకోని విధంగా ప్రమాదం జరిగి షాపులోని పరికరాలు కుర్చీలు సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనతో దాదాపు లక్ష రూపాయల మేరకు నష్టం వాటి ల్లినట్లు సెలూన్ షాపు యజమాని బాధితుడు ముత్యాల సదయ్య రోదనతో వాపోయాడు నిత్యం పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తరుణంలో షాపు దగ్ధం అవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్బాంధిలో ఉన్నారు. బాధితునికి ప్రభుత్వ పరంగా సహాయం చేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బతుకమ్మ, దసరా వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**బతుకమ్మ,దసరా పండుగల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఎంపీవోలు, స్పెషలాఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పండుగలు సమీపిస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం రోజున బతుకమ్మలు ఆడే ప్రదేశాల్లో కాంతివంతమైన దీపాలు ఏర్పాటు చేయాలని, ఇటీవలి వర్షాలకు రోడ్లపై పడిన గుంతలను వెంటనే పూడ్చి వేయించాలని, ముఖ్యంగా డ్రైనేజీల్లోనే కాకుండా రోడ్లపైన నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మల నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. బతుకమ్మల నిమజ్జనం రోజున ఆభరణాల అపహరణ వంటి సంఘటనలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నందున పోలీసు అధికారులు తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నర్సింహాచార్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వి.వి. వరలక్షి ్మ, కె. ప్రవీణ్,వై.శశికళ, తహసీల్దార్లు కె.విజయ్ కుమార్, కె.శ్రీనివాస్ రెడ్డి, పి.చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్ మంజుల భార్గవి, ఏఈఈలు ఎ.రాజేశ్, కె.వెంకన్న,ఎ.మోనిక, ఇరిగేషన్ ఏఈఈలు ఎండీ ఆస్మా, వి.గంగాధర్ రావు,ఈ.రాజ్ కుమార్, ఏఈ కార్తీక్, మిషన్ భగీరథ ఏఈ రమేశ్, ఎఈఈ ఎం.విలాస్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, పోలీస్ సబ్ ఇన్ కె.శ్రీకాంత్ గౌడ్ (ఎల్ఎండి కాలనీ), స్పెక్టర్లు కె.స్వాతి (మానకొండూర్), జి.నరేందర్ రెడ్డి (గన్నేరువరం), బి.సౌమ్య(బెజ్జంకి)తోపాటు వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అధికారులు,



## కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తున్న చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని బిఆర్ఎస్ రాష్ట నాయకులు కౌశిక హరి అన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటించాలని హైదరాబాద్‌లో సిఅండ్ఎండికి వినతి పత్రం ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిలుపునిచ్చిన నేపథ్యంలో గోదావరిఖనిలో టిబిజికెఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టిబిజికెఎస్ నాయకులను అరెస్ట్ చేసిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట నాయకులు కౌశిక హరి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కలుసుకొని తన మద్దతు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కేవలం సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యలపై, ఇచ్చిన హామీలపై వినతి పత్రం ఇవ్వడానికి టిబిజికెఎస్ నాయకులు వెళ్తుంటే భయపడి అరెస్టులు చేయించే ఈ ప్రభుత్వం ఇంకా ప్రజలకు ఏం న్యాయం చేస్తుందని, రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తుందని, ఇంకా ఎన్నాళ్లు మనుగడ సాగిస్తుందని ఎద్దేవ చేశారు. అరెస్ట్ వారిలో నాయకులు మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాస్‌లున్నారు.

## కార్పొరేట్ జిఎంకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల చివరన పదవీ విరమణ పొందనున్న సింగరేణి కార్పొరేట్ సిసిఓ జిఎం డి.వి.సుబ్రహ్మణ్యంను ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్, క్వాలిటీ డిపార్ట్‌మెంట్ వారు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ సిసిఓ జిఎం డి.వి.సుబ్రహ్మణ్యం సింగరేణిలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎస్ఓఎం క్వాలిటీలు బి.బ్రహ్మాజీ రావు, సుభాష్, కృష్ణప్రసాద్, ఇతర అధికారులు తదితరులున్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్షి ్మ సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం భాద్రపద మాసం, శుక్ల పక్షం, శుక్రవారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు లత, సంధ్య, గీత, రమాదేవి, భాగ్య, సుజాత, పుష్ప లత, గంగమ్మ, అర్చకులు ప్రణయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి

చందుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

15 సంవత్సరాలు దాటిన ప్రతి నిరక్షరాసుడిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి ఉల్లాస్ ట్రైనింగ్ కార్య క్రమం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని ఒక వివోఏ, ప్రాథమిక పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడు పాల్గొని 15 సంవత్సరాలు దాటిన వయోజనులను అందరినీ అక్షరాస్యులు చేసేందుకు ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు, మూడు నెలలలో వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్య క్రమం రూపొందించడం జరిగిందని,ప్రత్యేక తరగతులు శిక్షణ కార్య క్రమాలు ఉపాధ్యాయులకు వివోలకు నిర్వహించడం జరుగుతున్నదని మండల విద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్.ఎడ్ల కిషన్.గడప రఘుపతిరావు. జలంధర్ రెడ్డి. మధుసూదన్. రమేష్ అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో మీసేవ కేంద్రం ఏర్పాటు చేయండి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మీసేవ కేంద్రం ఏర్పాటు చేయండి మెట్పల్లి సాధన కమిటీ సభ్యులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మోహన్ కు మీ సేవా కేంద్రం ప్రారంభించాలని వినతిపత్రం అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసినారు. అప్పటి నుండి ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది అలాంటిది మీసేవ కేంద్రాన్ని తొలగించి కోరుట్ల పట్టణానికి తరలించారని పలువురు చర్చించుకుంటున్నారు ఈ విషయం కార్యాలయం సిబ్బందిని అడిగిన సరైన సమాధానం రాక మెట్పల్లిలో మీ సేవ కేంద్రం ఉన్నట్టా లేనట్ట అని ప్రజలకు అనుమానాలు వ్యక్తమవ ుతున్నాయి. ఈ నేపథ్యంలో మెట్పల్లి పట్టణంలోని మున్సిపల్ ప్రాంత సమీపంలో సుమారు 50 శాతం జనాభాకు అందుబాటులో ఉండే మీ సేవ కేంద్రం లేకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు కావున.మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మీసేవ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం



ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి అభివృద్ధి నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు తోకల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు నాంపల్లి గట్టయ్య, ఉపాధ్యక్షులు లింగారెడ్డి, గోరుమంతుల సురేందర్, తొగిటి అంజయ్య, పొట్ట ప్రేమ్, గుర్రం విక్రమ్,దేశ్ రాజు దేవలింగం, అచ్చ లింగం, నిరాటి రాజేందర్ మెట్పల్లి అభివృద్ధి నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుమారుడి జన్మదినం సందర్భంగా
## తండ్రి రక్తదానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు పిట్టల వంశీ పెద్ద కుమారుడు పిట్టల అకిరా నందన్ జన్మదినం సందర్భంగా మెట్‌పల్లి లోని రాధ్య బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయానికి 10,000 రూపాయల విలువచేసే త్రాగునీటి ఫిల్టర్ మిషిన్ని ఎంపీడీవో మొహమ్మద్ సలీంకు అందజేశారు. కుమారునీ జన్మదిన సందర్భంగా డ్రింకింగ్ వాటర్ మిషిని అందజేయడం జరిగిందని తెలిపారు.

## టెట్‌పై చట్టాన్ని సవరించాలి

పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

దేశవ్యాప్తంగా 25 లక్షల ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడేందుకు 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ తప్పనిసరి చేస్తూ విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23లో స్పష్టత ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని సవరించాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు . శుక్రవారం గొల్లపల్లి మండలం ప్రాథమిక పాఠశాల వెనుగుమట్ల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఈనెలలో పదవి విరమణ పొందనున్న ప్రధానోపాధ్యాయులు దొడ్డ సత్యనారాయణ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణకు 5 సంవత్సరాలు మించి సర్వీసున్న ఉపాధ్యాయులంతా రెండేళ్లలో తప్పనిసరిగా టెట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇచ్చిన తీర్పు వల్ల దేశవ్యాప్తంగా నియామకమైన 25 లక్షల మంది టీచర్లపై ప్రభావం చూపుతుందనన్నారు వారి ప్రయోజనాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్సిటిఈ నిబంధనలు సవరించాలని వారు కోరారు. గత 15 సంవత్సరాలుగా ఎన్సీటీఈ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్య హక్కుచట్టం అమలుకు పూర్వం నియమాకమైన ఉపాధ్యాయులకు టెట్ అనవసరమని చెప్పలేదని 2010 ముందు నియామకమైన వారికి టెట్ మినహాయింపు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 ద్వారా ఇచ్చిందని అందుకే సీనియర్ టీచర్లు టెట్ అర్హత పరీక్ష రాయలేదని వారన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సేవలను కొనియాడారు సత్యనారాయణను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు రవి ప్రకాష్ రావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హబిద్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు విజయ్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడల్లో
## జూనియర్ కళాశాల విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని నూకపల్లి శ్రీ ప్రతిభ స్కూల్ లో తెలంగాణ నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ పోటీలలో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దుబ్బాక రిశ్వంత్, కే. తరుణ్ నెట్ బాల్ జూనియర్ విభాగంలో మెరుగైన ప్రదర్శన చూపి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అదేవిధంగా ఎస్జీఎఫ్ అండర్17 వాలీబాల్ ఆటలో మోహన్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ క్రీడా పోటీలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కే. వేణు,స్పోర్ట్స్ ఇంచార్జ్ బండ్ల భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## ముందస్తు
## బతుకమ్మ సంబరాలు

బీర్ పూర్, ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కస్తూరిబా హాస్టల్ లో ఉండే విద్యార్థులు అందంగా ముస్తాబయి రంగురంగుల పువ్వుల తో అందంగా అలంకరించి గౌబ్బెమ్మ ను గొంతేత్తి పాటలు పాడుతూ చప్పట్లతో చూడముచ్చటగా బతుకమ్మ చుట్టూ ఆడి పాడారు. పోయిరావమ్మా బతుకమ్మ మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ అందమైన నృత్యాలతో మధురమైన గీతాలతో అలరించారు. చూడటానికి కన్నుల పండుగగా ముందస్తు పండుగ ఉత్సవాలను పాఠశాల ప్రిన్సిపాల్ రజిత ఆధ్వర్యంలో చూడ ముచ్చటగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయురాలు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం


మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు ఎస్ హెచ్ ఎస్ ఆకృతిలో కూర్చుని ప్రదర్శన చేశారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..సంవత్సరంలో 100 గంటలు లేదా వారంలో రెండు గంటలు పని చేస్తానని, మా వీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని, పక్క వారికి కూడా తెలియజేస్తాననే ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని పేర్కొన్నారు. నా దేశ పరిశుభ్రత మా వంతు సహాయంగా దేశంలో ముందుకు తీసుకెళ్తూ సహాయపడాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని, చెత్తను మురికి కాలువల్లో, రోడ్లపై వెయ్యమని చుట్టుపక్కల వారికి కూడా తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పాఠశాల యజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం ఎంపీడీవో మహమ్మద్ సలీం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార నిల్వలు, వంట పాత్రలు, రిజిస్టర్లు తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం వంట చేయుచున్న వంట కార్మికురాలితో పాత్రలు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకు వేడివేడి ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. ఎలాంటి కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ పిల్లలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఖాతాదారులు కేవైసీని
## అనుసంధానం చేయించుకోవాలి

చందుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పరిధిలో ఖాతదారులు తమ బ్యాంకు అకౌంట్ కి కేవైసీని అనుసంధానం( నవీకరణ) చేసుకోవాలని చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గుడిసె విజయ్ కోరారు, ప్రతి ఖాతాదారులు తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్ జిరాక్స్ లతో బ్యాంకు కు వచ్చి కేవైసీ ని అనుసంధానం చేసుకోవాలని పిలుపునిచ్చారు, తద్వారా ఖాతాకు వచ్చే లావాదేవీల వివరాలు, ప్రభ్నుత్వ ద్వారా అందిస్తున్న వ్యవసాయ,ఇతర రుణాలకు సంబందించిన వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు, ఈ అవకాశాన్ని బ్యాంకు పరిధిలో ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

సిరిసిల్ల ,టౌన్ , ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ సేవ పక్షంలో భాగంగా పట్టణంలోని కాలనీలలో స్వచ్ఛభారత్ లో భాగంగాగుంతలు పూడ్చడం, మొక్కలు నాటడం, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగిందన్నారు . ప్రజల ఆరోగ్య భద్రత, పట్టణ శుభ్రత పట్ల భాజపా ఎంత కట్టుబడి ఉందో ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది తెలిపారు . ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆవిష్కృత స్వచ్ఛ భారత్ మిషన్‌ను భాజపా కేవలం నినాదంగా కాకుండా, ప్రజ జీవితాల్లో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా కొనసాగిస్తోంది అన్నారు. పట్టణాన్ని అభివృద్ధి చెందిన మోడల్ పట్టణంగా మార్చడానికి కట్టుబడి ఉన్నామన్నారు . ఈ కార్యక్రమంలో



మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, జిల్లా కార్యదర్శి కర్నే హరీష్, మహిళా మోర్చా నాయకురాలు వేముల వైశాలి, పందుగ మాధవి, పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి, అంకారపు రాజు, నరసయ్య దేవరాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, కార్యదర్శి సూరం వినయ్, నాయకులు చొక్కి శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా ఫ్రెషర్స్ డే

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



పట్టణంలోని స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీ కి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ విద్యార్థినులు ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కష్టపడి చదువాలని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అద్భుతమైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వనజ కుమారి, కళాశాల లెక్చరర్స్ మురళీ, సీతారాము, సునీత, ఆఫ్రోజ్ సుల్తానా, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, జబిఉల్లా, సునీత, గంగరాజు, కృష్ణవేణి , తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు మాజీ జెడ్పిటిసి పరామర్శ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు దేవుని రమేష్ కూతురు లాస్య ఇటీవల అనారోగ్యంతో ఆకస్మిక మరణం చెందగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా రమేష్ ను ఓదార్చి పార్టీ పరంగా అండగా ఉంటామని అంతయ్య వారికి భరోసా కల్పించారు.అంతయ్య వెంట మాజీ వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య,ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,సిద్ధన్న,శ్రీనివాస్,పొన్నం శంకర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నేరెళ్లలో పోషణ మాస ఉత్సవాలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో పోషణ మాసంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సుస్మిత మాట్లాడుతూ ఈ నెల సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాసం ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు.జంక్ ఫుడ్ తగ్గించాలని,నూనె,ఉప్పు, చక్కెర వాడకాన్ని తగ్గించాలని తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రభాకర్,అంగన్వాడీ టీచర్ పద్మ,తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు..

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య అన్నారు, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ చందుర్తి ఎంపీడీవో రాధ, ఎంపీఓ ప్రదీప్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, అలాగే దసరాకు బట్టలు, సబ్బులు అందజే యాలన్నారు, గ్రామపంచాయతీ సిబ్బందికి 20 లక్షల ఇన్సూరెన్స్ ను అందజేయాలన్నారు, కార్మికులకు ఇందిరమ్మ గృహాలను ఇప్పించాలని, అర్హత గల కారోబార్లను పంచాయితీ కార్యదర్శులుగా నియమించాలన్నారు, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 24 తేదీ నుండి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది బింగి రాములు,నర్సయ్య పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సేవా పక్షం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువు సమీపంలోని పురాతన హనుమాన్ ఆలయం వద్ద చెత్తాచెదారం శుభ్రం చేసి హనుమాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, సేవ పక్షం కన్వీనర్ పత్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, కోక్ కన్వీనర్లు ఎలేందర్, శ్రీనివాస్ చారి, నాయకులు సర్వోత్తమ్, కిషన్ రావు, దేవరాజు, దేవేందర్ నాయక్, నవీన్, రాజేష్, నరేష్ తో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## హోం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**-హోం గార్డ్స్ సిబ్బంది కి ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్ పంపిణీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





హోంగార్డు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న హోం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి అంద జేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హోమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హోమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సైదులు ,హోమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు

## ముస్కానిపేటలో పోషణ సంబరాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని ముస్కాని పేట గ్రామములో శుక్రవారం పోషణ సంబరాలు నిర్వహించారు.జాతీయ పోషణ మాసం సందర్భంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమానికి సూపర్ వైజర్ చంద్రకళ హాజరయ్యారు.అంగన్వాడీ కేంద్రములో గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పోషణ లోపం ఏ గ్రామంలో ఉండకుడదని సూచించారు.పిల్లలు, బాలికలు, మహిళలను పోషణ లోపం నుండి విముక్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు సావనపెల్లి విజయ,సామ విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో, కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం, కల్చరల్ క్లబ్ సం యుక్తంగా బతుకమ్మ సంబరాలను శుక్రవారం శుభంగార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్,శారద ఉమేష్ ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మ సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథి ఉమేష్ కుమార్ మాట్లాడుతూ పువ్వులను పూజించే సాంస్కృతి తెలంగాణలోనే ఉందన్నారు. దేశంలోని మట్టిని, నీళ్లను,గురువులను పూజించే పురాతనమైన సంస్కారం మనదని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జీవన విధానాన్ని తెలియజేసే పండగే బతుకమ్మ అని అన్నారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకమైన బతుకమ్మ పండగ విశిష్టతను యావత్ ప్రపంచానికి తెలంగాణ ప్రజలు చాటాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రజిత, ఆంజనేయులు,సంతోష్, రమేష్ , అధ్యాపక బృందం,కల్చరల్ క్లబ్ సభ్యులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలి

## ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో నమోదు అయిన సైబర్ నేరాల కేసుల విచారణ, దర్యాప్తు వేగవంతం చేయడం లక్ష్యంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు .శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా లో నమోదు అవుతున్న సైబర్ నేరాల సంఖ్య , సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల పట్టివేత, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి పోలీస్ అధికారి సైబర్ నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి వెంటనే కేసు నమోదు చేసి, బాధితుల డబ్బులు ఫ్రీజ్ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లో నమోదైన సైబర్ క్రైమ్ కేసుల ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని సి.ఐలకు సూచించారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులు సమన్వయం తో పని చేయాలని,తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇన్‌స్టాగ్రామ్,



ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్, లాటరీ మోసాలు, ఉద్యోగాల పేరుతో డబ్బులు దోచుకోవడం వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని అన్నారు.పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన సదస్సులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్,రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్,రవి, సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ, సైబర్ క్రైమ్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు పూర్తి అయ్యేది ఎప్పుడు..?

**-పట్టించుకోని అధికారులు**

**-ప్రమాదాలు నిలయంగా మారిన రహదారి**


**సారంగాపూర్ ప్రభాత వార్త :**

మండలం లో ని రేచపల్లి గ్రామం నుండి బట్టపెల్లి పోతారం గ్రామానికి వెళ్లే లింక్ రోడ్డు రెండు సంవత్సరాల క్రితం తారు రోడ్డు అద్వానంగా గుంతలా మాయంగా మారడం తో రోడ్డు పనులు ప్రారంభించారు అప్పుడు ఉన్న పాత తారు రోడ్డు ని జేసీబీ సహాయం తో రోడ్డు పై తారు ని తీసివేయడం తో రోడ్డు పై కంకర తేలింది, రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రోడ్డంతా గుంతలమయంగా మారింది. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల కి తరచూ ప్రమాదాలు గురవుతున్నాయి పలు కారణాలతో రోడ్డు పనులను మధ్యలోనే వదిలేశారు. దాదాపు రెండేళ్లుగా రోడ్డు పనులు నిలిచిపోయాయి. కంకర తెలడం తో రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు పూర్తి చేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ చొరవ చూపడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

**అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి**

**వోద్నాల జగన్ .బీఆరెస్ నాయకులు, రేచపల్లి**

కంకర తేలిన రోడ్డు పై వెళ్లాలంటే భయమేస్తుంది. రెండు సంవత్సరాలైన పనులు పూర్తి చేయలేదు. కంకర తేలి ఉండటంతో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి కింద పడుతున్నాయి ప్రజలకి తరచూ ప్రమాదాలకు గురవుతు





న్నారు. కొన్ని నెలల క్రితం కార్లు అదుపు తప్పి బోర్లా పడినాయి వారికి గాయాలయ్యాయి అయినా అధికారులు స్పందించలేదు అధికారులు స్పందించి రోడ్డు ని త్వరితగతిన పూర్తి చేయాలి

# శరన్నవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లాలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 22 న దుర్గమాతాలను ప్రతిష్ఠించనుండగా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు శుక్రవారం జగిత్యాల రూరల్ పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రీలలితా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆలయం లో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు జగిత్యాలతో పాటు కోరుట్లలో దుర్గమాత విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దనుండగ జిల్లా వ్యాప్తంగా దేవి విగ్రహాలను అక్కడి నుంచే కొనుగోలు చేస్తున్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో నవదుర్గ జయదుర్గ వనదుర్గ, కనకదుర్గ, విజయదుర్గ తదితర పేర్లతో నిర్వాహకులు దుర్గమాతాను నెలకొల్పి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ అమ్మవారిని తొమ్మిది రోజులపాటు కొలవనున్నారు జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంతో ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవాలను పొలాస ఆలయంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ లలితామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి అన్నీ ఏర్పాట్లు చేశామని రోజుకో రూపంలో అమ్మవారిని అలంకరణ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,చెల్లం సత్తయ్య, మార రాజేశం,కొయ్యడ రమేష్, మహేందర్ పురెళ్ల రాజన్న,పాంపట్టి సులోచన, ఉటూరి అర్చన వనజ, ఆనంతుల అంజలి యాంసాని రాజమణి పూజారి పాలేపు అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా

# బికాం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**




నలంద డిగ్రీ కళాశాల బి కాం, బిబిఎ సీని యర్ విద్యార్థుల చే ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లో అందిస్తున్న ముఖ్యమైన కోర్స్‌లు అన్నీ కామర్స్ కు చెందిన స్కిల్స్ అని అవన్నీ బి కాం విద్యార్థులకు యూనివర్సిటీ సెలబస్ లోనే ఉన్నాయని విద్యార్థులు డిగ్రీ శ్రద్ధగా చదివితే డిగ్రీతోనే అత్యద్భుతంగా జీవితంలో సెటిల్ కావొచ్చు అని విద్యార్థులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధి గా విచ్చేసిన నవ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ బి కాం తో కార్పొరేట్ ఉద్యో గాలు సాధించిన మరియు యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో బి కాం ఫైనల్ ఇయర్ విద్యార్థులు సే నో టు డ్రగ్స్ అనే కాన్సెప్ట్ తో చేసిన షార్ట్ ఫిల్మ్ అందరినీ ఆకట్టుకుంది ఈ షార్ట్ ఫిల్మ్ లో విద్యార్థులను ఉద్దేశించి జగిత్యాల డి ఎస్ పి శ్రీ దురిశెట్టి రఘు చందర్ గారు ప్రత్యేకంగా ఒక మెసేజ్ ఇచ్చి విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా మంచి కేరీర్ ను నిర్మించుకోవాలని చెపుతూ ఈ షార్ట్ ఫిల్మ్ చేసిన విద్యా ర్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాప కులు,విద్యార్థులు పాల్గొ న్నారు.

# జగిత్యాల వార్త



## సూర్య గ్లోబల్ పాఠశాలలో గో విజ్ఞాన పరీక్షలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జిల్లా కేంద్రం లోనిసూర్య గ్లోబల్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు గోవులను పూజించి గోవు యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. గోవు మనకు ఏ విధంగా ఉపయోగపడుతుందో గో పెడ మరియు మూత్రం ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలియజేశారు. గోవి జ్ఞానం, శాస్త్రీయత, గో ఆధారిత ఉత్పత్తులపై ప్రశ్నలు అడిగి, యువతలో అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది. ఈ కార్యక్రమాలు గో పరిరక్షణ, గోపూజ, గో ఉత్పత్తుల వినియోగం వంటి అంశాలపై కొత్త తరం యువతలో చైతన్యం కలిగిస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సేవా విభాగం వారు బిరెల్లి సంతోష్, పాఠశాల చైర్మన్ రవీందర్‌రావు, ప్రిన్సిపల్ శ్రీధర్ రావు,డైరెక్టర్లు హరిచరణ్ రావు,మోనిక రావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలకు శాస్త్రీయ మద్దతు

**-పరాగసంపర్క కీటకాలు విడుదల**

**-ఉద్యానశాఖ, లోహియా కంపెనీ వారి ఆధ్వర్యంలో సంయుక్త కార్యక్రమం**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఉద్యానశాఖ, లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల వయస్సు గల ఆయిల్ పామ్ తోటలలో పరాగసంపర్కం కోసం ఉపయోగపడే ఎలైడోబియస్ కామెరూనికస్ కీటకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో నాటిన ఆయిల్ పామ్ తోటలు ఇప్పుడు దిగుబడి దశలోకి అడుగుపెడుతున్నాయి. కావున ఈ సమయంలో కీటకాలను విడుదల చేయడం వల్ల ఆడ, మగ పుష్పాల మధ్య సమర్థవంతమైన పరాగసంపర్కం జరుగుతుందని, దీంతో పిండె కట్టే శాతం పెరిగి, ఆరు నెలల్లో నాణ్యమైన దిగుబడి రైతులకు అందుతుందని వివరించారు. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర 19,107 రూపాయలు ఉందని, ఆయిల్ పామ్ సాగు రైతులకు ప్రతి నెలా స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా మారిందని అన్నారు. లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయభరత్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని 3 సంవత్సరాల వయస్సు గల ఆయిల్ పామ్ తోటల్లో ఈ కీటకాలను విడదల చేస్తామని తద్వారా రైతులు అధిక దిగుబడులు పొంది ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోహియా జనరల్ మేనేజర్ మురళి, మండల వ్యవసాయ అధికారిని జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, కంపెనీ ప్రతినిధి విజయ్ భరత్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మోరపెల్లి లో ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ మోరపెల్లి గ్రామంలో ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సహకార సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ హై స్కూల్ హెడ్మాస్టర్ బన్న ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ మూర్తి సమ మహిళా సమాఖ్య అధ్యక్షులు గ్రామ కరోబార్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న హీరో శ్రీకాంత్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని, ప్రకృతిని ఆరాధించేటువంటి గొప్ప పండుగని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ కలిసి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ముందస్తు బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి శ్రీకాంత్ మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. మహిళలకు చాలా విశిష్టమైనదని తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పండుగలను చాలా వైభవంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించాలని గుర్తు చేశారు. కష్టపడే వారికి విజయం ఎల్లప్పుడూ వెంబడి ఉంటుందని తెలిపారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అందిస్తున్నటువంటి విద్యావిధానం చాలా ఆదర్శనీయమైనదనీ అన్నారు. ప్రముఖంగా విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ధృఢ సంకల్పం చాలా ఆదర్శనీయమని కొనియాడారు. వారి సారథ్యంలో విద్యాసంస్థలు చాలా దిగ్విజయంగా కొనసాగడమే కాకుండా విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందజేస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.కరీంనగర్లో నిర్వహిస్తున్న తన చిత్ర షూటింగ్లో భాగంగా ఈ పాఠశాలకు రావడం జరిగిందన్నారు.ప్రతి వృత్తిలో కష్టం ఉంటుందని ఆ కష్టం అనుభవించిన వారికి విజయం తప్పనిసరిగా వరిస్తుందని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత మాట్లాడుతూ ఆల్ఫోర్స్ లో సంస్కృతి సంప్రదాయం పాటించడం ఒక గొప్ప ఆనవాయితి అనిఅన్నారు. సినీ రంగంలో అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చురగొన్నటువంటి గొప్ప హీరో శ్రీకాంత్ అని చెప్పారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు నాగేశ్వర్ రెడ్డి, నిర్మాతలు ఏం.చందు, ఎన్ వెంకట్, డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్‌కు సైబర్ వారియర్

## సైబర్ నేరాల నియంత్రణకు వ్యూహం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక సైబర్ వారియర్‌ను నియమించినట్లు సిపి గౌస్ ఆలం తెలిపారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం సైబర్ వారియర్‌లతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.సైబర్ నేరాల నియంత్రణలో సైబర్ వారియర్లది కీలక బాధ్యత అని అన్నారు. నిరంతరం పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వచ్చే అపరిచిత లింక్‌లు, ఫిషింగ్ మెసేజ్‌లు, గుర్తు తెలియని ఏపీకే (తిశిరీ) ఫైళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.సైబర్ నేరాల పట్ల ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. . గుర్తు తెలియని వ్యక్తులకు డబ్బులు బదిలీ చేయడం .. తెలియని వారి నుండి మీ బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు స్వీకరించడం .. అధిక వడ్డీ , పెట్టుబడి లాభాలు ఇస్తామని చెప్పే వారి మాటలు నమ్మడం లాంటివి చేయొద్దని సూచించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని సైబర్ క్రైమ్‌వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.అనంతరంసైబర్ వారియర్లకు టీషర్టులు అందజేశారు.తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో తరపున ప్రతి సైబర్ వారియర్‌కు జారీ చేసిన ప్రత్యేక టీషర్టులను కమిషనర్ గౌస్ ఆలం అందజేశారు. సైబర్ నేరాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోవడానికి అవసరమైన శిక్షణ కూడా వారికి ఇచ్చినట్లు తెలిపారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ కోత్వాల్ రమేష్, సీఐ సునీల్ కుమార్, సీఐ సరిలాల్, ఎస్సై జోష్నా సైబర్ వారియర్లు పాల్గొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ కోసం సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను లేదా 8712665866 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# నల్ల గోవిందరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మండల పరిధిలో ని మద్దికుంట గ్రామ మాజీసర్పంచ్ నల్ల ఎల్లారెడ్డి ఇటీవల మృతి చెందాడు.శుక్రవారం పెద్ద కర్మ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ పాల్గొని, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి కుమారులైన మానకొండూరు సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నేత నల్ల బాపురెడ్డి( నల్ల బ్రదర్స్)ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ముందుగా ఎల్లారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి, మండల కాంగ్రెస్ నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాన కొండూరు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి మాజీ సర్పంచ్ గోపు రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, రమణ, సీతా నాగరాజు, గోపగాని నవీన్ గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, కనకం అశోక్, శ్రీనివాస్ గౌడ్, ముస్తఫా మండల నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ 10వ తరగతి చదువుచున్న విద్యార్థులైన పి వర్ష శ్రీ, జి శివమణిలు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. 35సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలులో పాల్గొనేందుకు ఎంపికైనట్టు పాఠశాల వర్గాలు వెల్లడించాయి. ఈ పోటీలు ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకునిర్వహించబనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో కూడా రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరుస్తుండటం పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమ్య మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి వల్లే ఈ స్థాయికి చేరుకున్నారన్నారని, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు ఈ సందర్భంగా వారిని అభినందించారు.

## పారమితలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు శుక్రవారం జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద రావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## సుందరగిరిలో ఉచిత పశు వైద్య శిబిరం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

కరీంనగర్ ప్రాంతీయ పశు సంవర్ధక శిక్షణ కేంద్రం లో నిర్వహించబడుతున్న పశువైద్య అధికారుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో శుక్రవారం రోజున పాడి పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు కరీంనగర్ డైరీ సుందరగిరి పాలకేంద్రం ఆవరణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ క్యాంపు ద్వారా 78 అవుల కు,గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి వైద్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేడీ డా: ఎన్ లింగారెడ్డి, ఏడి డా:వినోద్ కుమార్, స్థానిక డా:శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కే తిరుపతిరెడ్డి,పాక్స్ చైర్మన్ జే రమణారెడ్డి, డైరీ అధ్యక్షులు పిట్టల తిరుపతి, డైరెక్టర్లు గందే రమేష్,గందే శ్రీనివాస్, గండికోట చిన్నశ్రీనివాస్, బట్టు మల్లయ్య,శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్,పత్తేం రమేష్,గందే రాజు, ఎనగందుల శారద, కేంద్రం కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్, సిబ్బంది వెంకటేష్,గంగరాజు, రాజుకుమార్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు నవంబర్ నుండి బ్రేక్‌ఫాస్ట్ అమలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోని చిన్నారులకు నూటికి నూరు శాతం అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లేవిధంగా వారిని మరింత ప్రోత్సహించడానికి ఉదయం వారు కేంద్రాలకు రాగానే, వారికి పౌష్టికమైన ఆహారాన్ని బ్రేక్‌ఫాస్ట్‌గా




అందించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్కీంను రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 19వ తేది మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిపై మహిళా శిశు సంక్షేమ అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19న కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి 3135 అంగన్వాడీ సెంటర్లలో 74550 మంది చిన్నారులకు ఈ పథకం అమలు కానుంది. దీనికి తోడుగా ప్రభుత్వం అంగన్వాడీలకు వచ్చే చిన్నారులకు, అందులో పనిచేసే సిబ్బందికి రెండు జతల చొప్పున యూనిఫాం అందజేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించే దిశలో ప్రైవేట్ విద్యావ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో 1-10 తరగతి మాత్రమే కాకుండా ఒకటోవ తరగతికి ముందు చిన్నారులకు ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది అమలు జరుగుతే.. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఇంగ్లీష్ మీడియం మరింత విజయవంతం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## అన్ని రంగాల్లో మహిళలు ముందుకు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుండేందుకు చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెస్ నెట్ వర్క్, హుజురాబాద్ మున్సిపాలిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27న హుజురాబాద్ లో జరిగే చెస్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెస్ క్రీడ వల్ల మానసికంగా, ఆలోచనపరంగా మనిషి అభివృద్ధి చెందుతాడని అన్నారు. మహిళల పండుగైన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బాలికలను, మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొంత మంది ఎన్నారైలు చెస్ నెట్ వర్క్ స్థాపించి చదరంగం క్రీడను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. హుజురాబాద్ మండలంలోని చదరంగ ఆటపై ఆసక్తి కలిగిన బాలికలు, మహిళలు తమ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. మూడు ఏజ్ గ్రూపులో పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి రూ. 1500, ద్వితీయ బహుమతి రూ. 1000, తృతీయ బహుమతి రూ. 500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, డాక్టర్ సరళ, ఝాన్సీ రాణి, డాక్టర్ రేణుక, సుమలత, స్వప్న, రమ, ఒడెలు, డాక్టర్ స్వరూప రాణి, విజేందర్ రెడ్డి, మురళీ మోహన్, తులసీదాస్, వనమాల, సానిటరి ఇన్స్పెక్టర్ డి. కిరణ్, వినయ్, రమేష్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఉప్పుల శివ ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:

2026 జనవరి 26న ఢిల్లీలో జరగబోయే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ముందు ఉండే ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ నుండి ఉప్పుల శివ ఎన్నికయ్యారు. ప్రస్తుతం శివ హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ ఫైనల్ ఇయర్ విద్యార్థిగా చదువుతున్నాడు. ఆ క్రమంలో ఎన్ఎస్ఎస్ కళాశాల రెండవ యూనిట్ నుండి కార్యక్రమాల్లో పాల్గొంటూ ఈ క్యాంపుకు ఎన్నికయ్యారు. ఉప్పుల శివ హన్మకొండ మండలం మద్రిపల్లి గూడెం. గ్రామానికి చెందిన యువకుడు శివ ఎన్నికతో కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ శ్రీనివాస్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీతారాములు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



## పదోన్నతి పై బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయునికి వీడ్కోలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా



పనిచేస్తూ ఇటీవల ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొంది ఆయన విద్యాభ్యాసం చేసిన జమ్మికుంట బాయ్స్ పాఠశాల బదిలీ పై వెళ్ళిన బాదం సురేష్ కు శుక్రవారం వీణవంక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ సురేష్ తన విధి నిర్వహణ అంకిత భావంతో పని చేసి ఎంతో మంది విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మార్గదర్శకం చూపిన వ్యక్తి అని కొనియాడారు.

## 27 మంది యువతకు ఉపాధి లభ్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

టాస్క్ సెంటర్ నందు శుక్రవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో 27 మంది యువతకు ఉపాధి లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ఎంపీడీఓ ఆవరణలో ఉన్న రీజనల్ టాస్క్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. టాస్క్ సెంటర్లో జరుగుతున్న ఇంటర్వ్యూల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 117 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, టాస్క్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా



కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎఫ్ఆర్ఎస్, పాఠశాలలో వసతుల కల్పన, అకాడమిక్ ప్రోగ్రెస్ పై వివరాలు తెలుసుకుని కలెక్టర్ పలు సూచనలు చేశారు. అకాడమిక్స్ పరంగా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఈవో మాధవి, జీసీడిఓ కవిత పాల్గొన్నారు.

## గాయత్రిలో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తుగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా




నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, ఆటలతో మురిసిపోయారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి దంపతులు పాల్గొని, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## డిఎంఅండ్‌హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోని టి హబ్ దయాగ్నోస్టిక్స్ కేంద్రంను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వి.వాణిశ్రీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో టిహబ్ దయాగ్నొస్టిక్స్ కేంద్రం ప్రారంభం అయిన నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని, గత పక్షం రోజులుగా పెద్దపల్లిలో టి హబ్ పని చేయడం లేదని ఒక దినపత్రికలో తప్పుడు సమాచారం వలన పొరపాటుగా ప్రచురితం అయ్యిందని అన్నారు. అందుకే టి హబ్‌ను సందర్శించడం జరిగిందని అన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు అవసరమైన ప్రజలు వినియోగించాలని అన్నారు.



# దసరా గతం కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

## ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

దసరా ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూరోరారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన దసరా ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేయడానికి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాలు తగు ఏర్పాట్లు చేసి సహకరించాలని కోరారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో గత ఏడాది గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో విజయదశమి రోజున ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది కూడా సింగరేణి సంస్థ గతంలో కంటే మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. దసరా ఉత్సవాల నిర్వహణకు ఎన్టీపీసీ సంస్థ నిధులు మంజూరు చేయగా, రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అదే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తూ మరిన్ని ఎక్కువ నిధులు



మంజూరు చేయాలని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ కూడా ఉత్సవాల నిర్వహణలో భాగం పంచుకోవాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉత్సవాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. స్టేడియంలో రావణ వధతోపాటు వినోదభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, ఎసిపి మడత రమేష్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్, నగర పాలక సంస్థల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సదరం క్యాంప్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని ఆసుపత్రి సదరన్ క్యాంప్ నిర్వహణకు కట్టదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష యుడిఐడి కార్డుల జారీకు సదరన్ క్యాంపుల నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, క్యాంపు నిర్వహణ వివరాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సదరన్ క్యాంపు నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన మేర వసతులు కల్పించాలని, క్యాంపు నిర్వహణ దివ్యాంగులు ఎదురు చూసేందుకు రూము, అవసరమైన కుర్చీలు, సమీపంలో



దివ్యాంగులు వినియోగించేలా టాయిలెట్ ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని , జిజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ రాజు, ఈడిఎం కవిత, ఎపిఎం రమాదేవి తదితరులున్నారు.

# ఉపాధ్యాయుని ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న పబ్బా వెంకట రాజనర్సయ్య సెప్టెంబర్ 30 న ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా ముందస్తుగా సన్మాన మహోత్సవం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిని సరస్వతి పాల్గొని మాట్లాడుతూ పబ్బా వెంకట రాజనర్సయ్య సేవలను కొనియాడారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠశాలకు విచ్చేసిన దగ్గర నుండి బోధన తో పాటు విద్యార్థులకు టై బ్యాడ్జి, బెల్టుల తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ సౌమ్యులు అందరితో కలివిడిగా ఉంటూ కొద్ది కాలంలోనే అందరికీ చేరువైనారని అలాంటి ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ ద్వారా వెళ్లిపోవడం కొంత బాధాకరమైనప్పటికీ ఉద్యోగం జీవితంలో ఇది సర్వసాధారణమని అన్నారు. అనంతరం ముఖ్య అతిధి మండల విద్యాధికారి సరస్వతి సన్మాన గ్రహీత పబ్బా వెంకట రాజ నర్సయ్యని ఘనంగా సన్మానించారు. తర్వాత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పబ్బా వెంకట రాజనర్సయ్యని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సన్మాన గ్రహీత స్టీల్ ప్లేట్లను బహుకరించారు. ఈ కార్య క్రమంలో తాజా మాజీ సర్పంచ్ బంటు ఎల్లయ్య, ఆకుల రాజయ్య, దూస రమేష్, తునికి అశోక్ రాజు, నాగరాజు, ఉపాధ్యాయులు డింగరి శ్రీనివాస చార్యులు, కలీం, హనుమయ్య, రాజేందర్ రెడ్డి, పద్మ, విద్యార్థులుతల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు ధర్నా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయకులు మాట్లాడుతూ సింగరేణి సాధించిన లాభాలను ప్రకటించి, కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్ట్రక్చర్ మీటింగ్‌లలో ఒప్పుకున్న సమస్యలపై సూర్క్యులర్‌లు వెంటనే ఇవ్వాలని, కొత్తగా ఇచ్చిన సూర్క్యులర్‌ను రద్దు చేసి పాత పద్దతిలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను ఏరియా వైస్‌గా నింపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కె.రాజారత్నం, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు అన్నారావు, మహేందర్, సంపత్, తిరుపతి, మహేందర్, రాజు, నారాయణ, శంకర్, రాజసాగర్, కుమారస్వామి తదిత రులున్నారు.

# ఈ నెల 21న ఖోఖో సెలక్షన్స్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో 202526 అకాడమిక్ క్యాలండర్‌లో భాగంగా సీనియర్స్ పురుషుల, మహిళల, జూనియర్స్ బాలురు, బాలికల ఛాంపియన్ షిప్స్‌కు సెలక్షన్స్ ఈ నెల 21న నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామిఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అప్పన్నపేట జడ్పిహెచ్ఎస్‌లో ఈ సెలక్షన్స్ జరుగతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ వేల్పుల సురేందర్‌ను 8008816932 సంప్రదించాలని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని దుర్గానగర్ లే అవుట్ కాలనీలో పలు అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. సిసి కెమరాల ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్లు, కాలనీలో అంతటా ఆడియో సిస్టం అమర్చడం, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మండపం నిర్మాణం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో వైఫల్యం చెందినందుకే ఆందోళనలకు పిలుపునిచ్చాం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం వైఫల్యం చెందినందునే ఎఐటియుసి ఆధ్వర్యంలో అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ఆందోళనలకు పిలుపు నివ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2, 2ఎ గనులలో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల పెండిరగ్ సమస్యలపై యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లపై సర్క్యులర్‌లు జారీ చేయలేదని, 202425 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ఇంత వరకు ప్రకటించి 35 శాతం లాభాల్లో వాటా చెల్లించాలని డిమాండ్ చేసినప్పటికినీ నిరక్ష్యం చేయడం వల్లనే, ఈ నెల 12న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించామని వారు పేర్కొన్నారు. కార్మిక వర్గం ఎఐటియుసి ఇచ్చే ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం మెడలు వంచి హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీను, సయ్యద్ సోహేల్, ఎంఎ గౌస్, పి.రవి, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం పాషా, పర్లపెల్లి రామస్వామి, ఎర్రగొల్ల చేరాలు, పొన్నం రంజిత్, శంకర్ రావు, సంపత్ రావు, సతీష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తన సాగును పరిశీలించిన శాస్త్రవేత్తలు

ఓదెల, ప్రభాతవార్త:



ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా ఈ వానకాలం సాగుకి ప్రతి గ్రామానికి ముగ్గురు రైతులకు వరి, పెసర విత్తనాలను ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేశారు శుక్రవారం ఓదెల మండలంలోని పోత్కపల్లి, శానగొండ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి, పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త డా. బి. హరికృష్ణ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు విత్తనోత్పత్తిలో మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోనిక , రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

### మల్యాల మండలంలో పలు శంకుస్థాపనలు చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల, ప్రభాతవార్త** పేద ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి పనుల కు ప్రాధాన్యత కల్పిస్తున్నామని,గత పదేళ్లుగా నోచుకోని ఎన్నో అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు , శుక్రవారం ఆయన మల్యాల మండలంలో పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగమైన అంగన్వాడి కేంద్రాలు, మహిళా సంఘం భవనలకు, పలు కుల సంఘ భవనాలకు, సర్దార్ పాపన్న విగ్రహ ఏర్పాటు కై శంకుస్థాపన వంటి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు, అంతేకాకుండా కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, సీఎంఆర్ లబ్ధిదారులకు చెక్కులను కూడా పంపిణీ చేశారు, కార్యక్రమంలో తహసిల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, యాగండ్ల సుమన్ , నాగులపేట సంజీవ్ ,సింగల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, చంద్రశేఖర్, ఏ ఎం సి డైరెక్టర్ ముప్పారపు సాగర్, కనుకుంట్ల జలంధర్, నాయకులు మేక లక్ష్మణ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,మారుతి ,హరినాథ్, సురేష్, ప్రసాద్, ఇమామ్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస ,,నర్సింహారెడ్డి , మిలిటరీ శ్రీనివాస్, నరేష్, మల్యాల గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ , నాయకులు జానం దేవయ్య, యాగండ్ల మల్లయ్యగౌడ్ పాల్గొన్నారు,

# సకల విజయాలకు ప్రతీక జమ్మి చెట్టును పూజిద్దాం

### ఊరు ఊరిలో గుడికో మొక్కను నాటుదాం

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**మల్యాల, ప్రభాతవార్త** సకల విజయాలకు పూజించే జమ్మి చెట్టును ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ పరిసరాల్లో జమ్మి మొక్కలను నాటారు,తెలంగాణలో అందరు గౌరవించే జమ్మి చెట్టును గత సీఎం కేసీఆర్ రాష్ట్ర వృక్షంగా గుర్తించిందని, ప్రస్తుతం వివిధ కారణాల చేత జమ్మి చెట్టు అంతరించిపోతుందని, ఈ మేరకు ఊరూరుకి జమ్మి చెట్టు గుడి గుడికకో జమ్మి చెట్టు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు రవిశంకర్ తెలిపారు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త సంతోష్ కుమార్ ఇప్పటికే పదివేల పైగా జమ్మి మొక్కలను సిద్ధం చేశారని వీటిని అన్ని గ్రామాలు దేవాలయాలకు పంపిణీ చేసి నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, ముత్యంపేట మాజీ ఉప సర్పంచ్ కుండబత్తిని త్రినాథ్, బాలే సంజీవ్ పాల్గొన్నారు

# మల్యాల ఆల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి తో కలిసి పాఠశాల ప్రాంగణం ముందు ఏర్పాటుచేసిన దుర్గామాత కు పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ బతుకమ్మ పండుగ గొప్పదనం, తెలంగాణ మహిళలు పూలతో కొలిచే ఈ పండుగ దేశ విదేశాలలో కూడా ప్రఖ్యాతిగాంచిందని , ఆల్ ఫోర్స్ పాఠశాలల్లో ఈ పండుగను అత్యంత వైభవంగా జరగడం సంతోషకరమన్నారు, కాగా పాఠశాల కేంద్ర విద్యార్థులు బతుకమ్మలు పేర్చి సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు,



ఆల్ ఫోర్స్ అధినేత మాట్లాడుతూ విద్యార్థి దశలో నే తెలంగాణ పండుగ బతుకమ్మ విశిష్టత గురించి అవగాహనతో పాటు, సంప్రదాయాలను పెంపొందించేందుకుగాను ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యా యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఫోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మంచికట్ల రాజేశం.

చొప్పదండి ప్రభాతవార్త,



లైంగిక నేరాల న్నుండి పిల్లల రక్షణ చట్టం కు సంబంధించిన కేసుల విచారణ ప్రత్యేక పాస్ట్ ట్రాక్ కోర్టు 2, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మంచికట్ల రాజేశం ను నియమి స్తు రాష్ట్ర ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఉత్తర్వులు జారి చేసారు . ఈమేరకు శుక్రవారం డైరెక్టర్ అఫ్ ప్రాసీక్యూషన్ హైదరాబాద్ నుండి నియామక ఉత్తర్వులు రాజేశం తీసుకున్నారు. ఈయన బాలబాలికలపై లైంగిక వేదింపులకు సంబంధించిన కేసులలో పోలీస్ ల పక్షాన వాదిస్తారు. ఈ సందర్భముగా రాజేశం మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అద్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ కు, కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా స్థాయిలో బాలికల గురుకుల విద్యార్థి ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న విద్యార్థి జిల్లా స్థాయి చేతిరాత పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు ఈ మేరకు పాఠశాలలో చదువుతున్న తేజశ్రీ విద్యార్థిని కరీంనగర్లో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రశంస పత్రాన్ని బహుమతిని అందజేసి విద్యార్థిని అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు

## చొప్పదండి వార్త



# నేడు చొప్పదండిలో విద్యుత్ కోత

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కోత కు ఉన్నట్లు విద్యుత్ శాఖ ఏఈ చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 9:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కోసం విద్యుత్ కోత విధిస్తున్నట్లు తెలిపారు వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులను నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను విద్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో అందుకున్న రాగంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిందర్ , బిజిలి కనకయ్య ఉపాధ్యా యులు విజయలక్ష్మి, సాయన్న లనువిద్యార్థుల తల్లిదండ్రులు శాల్వతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రముఖ జానపద కళాకారుడు గాయకుడు గసికంటి కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అందించిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రాగంపేట ఉపాధ్యా యులకు రావడం చాలా సంతోషమని అన్నారుఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్యమ కవి గాయకులు మావురాల ఎల్లమ్మ ఫేంమ్ గసికంటి కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ రమణ సాయి, అరేపెల్లి అంజయ్య,దీకొండ సంపత్,శిరావెల్లి శేఖర్, బొనగిరి కుమార్,గసికంటి గణేష్ బొల్లి మహేష్,దారా అంజిబాబు,దీకొండ సాగర్, కూటికల మహేష్,దీకొండ సుధాకర్ మరియూ విద్యార్థులు పాల్గొన్నారు.

# సదిశ ఫౌండేషన్ విద్యార్థులకు ట్రాక్ షూట్స్ షూస్ వితరణ

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోనిరేవెల్లి గ్రామానికి చెందిన



ముచ్చెర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదిషా ఫౌండేషన్ శుక్రవారం రేవెల్లి పాఠశాలకు రూ.25000 విలువైన ట్రాక్ షూట్స్ షూస్ ని విద్యార్థులకు అందజేశారు. గతంలో మండల స్థాయిలో ద్వితీయ తృతీయ విజేతలుగా నిలిచిన కె. సాహిత్య,ఏ.వైష్ణవిలకు ఒక్కొక్కరికి రూ.1116 నగదు ప్రోత్సకాన్ని అందించారు. ప్రధాన ఉపాధ్యాయులు సిరిపురం ఆనందం మాట్లాడుతూ సదిశ ఫౌండేషన్ పాఠశాలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభావంతులైన నిరుపేదలను ప్రైవేట్ కళాశాలలో సొంత ఖర్చుతో చదివిపిస్తున్న తీరును అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, అంజయ్య ప్రవీణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం.. బలగాం






**కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాది**
**బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్**
**చెల్మెడ లక్ష్మీనరసింహారావు**

ప్రభాతవార్త కొనరావుట:

పేభారతీయ రాష్ట్ర సమితి పార్టీ కెసిఆర్ సారథ్యంలో పటిష్టంగా ఉందనీ.. కార్యకర్తలే పార్టీకి బలం బలగమని, దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గ గుర్తులు ఎవరు చెరపలేరని, కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదితో ప్రభుత్వం ఏర్పాటు చేసి 22 నెలల్లో ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో మండల స్థాయి విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడారు. పార్టీ నుండి వెళ్లినవారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో పెద్ద పదవులు అనుభవించి ఇప్పుడు పదవి వ్యామోహంపై పార్టీ నుండి వెళ్లారని, ఒక్కరో.. ఇద్దరూ పార్టీ మారినంత మాత్రాన మాకు జరిగే నష్టం ఏం లేదన్నారు. ఇంకా మా పార్టీలో గులాబీ సైనికులు ఉన్నారని స్థానిక సంస్థలు పెట్టడానికేకాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని, కేవలం ఫోటోలకు ఫోజులకు పరిమితమే అవుతుందని, ప్రజా పాలన అంటే ప్రజలకు అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. ప్రెస్ మీట్ లో అడిగిన ప్రశ్నలకే మలకపేట రిజర్వాయర్ కు నీళ్లు వదిలారని, వేములవాడలోనీ మూలవాగు రెండో వంతెన పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు గురించి ప్లెక్సీ లలో ప్రతి మండలంలో ఆయా గ్రామాల్లో పెట్టిస్తే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు మా పార్టీ కార్యకర్తలపై అనవసరపు కేసులు పెడుతున్నారన్నారు. విప్ ఆది శ్రీనివాస్ సొంత గ్రామమైన రుద్రంగిలో యూరియా కొరత ఉందని అడిగితే వెంటనే అక్కడికి యూరియా బస్తాలు పంపించారనీ... ఇది మీ ప్రజా పాలన ఒకరు చెబితే తప్ప మీకు పాలన అంటే ఏంటో తెలియడం లేదు. మీ ముఖ్యమంత్రికి హైడ్రా లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వడం తెలియదు.. బాధితులు నేరుగా సోషల్ మీడియాలో ప్రభుత్వం గురించి వారి పాలన గురించి పోస్టులు పెడుతున్నారు. ఇది మీరు చేస్తున్న పాలన అని మేము గుర్తు చేస్తున్నామన్నారు. ఒకవైపు బండి సంజయ్ ని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది. మోడీ ప్రభుత్వం 10 ఏళ్లలో యూరియా కొరత లేదని ఒకసారి అంటాడు.. మళ్ళీ కొత్తగా కేంద్రం నుండి యూరియా కొరత ఉందని అంటున్నారు. పొంతన లేని సమాధానాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి పాలన చేస్తున్నారన్నారు.

# వేములవాడ వార్త

## మోదీ బర్త్‌డే ఫ్లెక్సీ చింపివేత

**-పోలీసులకు బిజెపి ఫిర్యాదు**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు. కోరుట్ల బస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బ్లేడ్‌తో ఉద్దేశపూర్వకంగా చింపివేయడంతో బిజెపి కార్యకర్తల్లో ఆగ్రహం వ్యక్తమైంది. ఈ ఘటనపై పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ అడుగుజాడల్లో శాంతియుతంగా పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తున్న తరుణంలో చేతకాని వెధవలు రాజకీయంగా ఎదుర్కోలేక చిల్లర పనులకు పాల్పడుతున్నారనీ మీ ఆగడాలను ప్రజలు గ్రహిస్తున్నారని.. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే తీవ్రంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఫిర్యాదులో పిన్నింటి హనుమాన్లు, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, రేగుల రాజు, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్, కోలా మారుతి తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి రెండు గట్ల వాగు మరమ్మత్తులతో నాగారం చెరువు సస్యశ్యామలం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో రెండు గట్ల వాగు మరమ్మత్తులతో నాగారం చెరువు సస్యశ్యామలం మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి అన్నారు. శుక్రవారం అధికారులతో కలిసి నాగారం చెరువు సమీపంలో ఉన్న రెండుగట్ల వాగు బ్రిడ్జిని కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో రెండు గట్ల వాగు బ్రిడ్జిని, కాలువను, చెక్ డ్యామ్ ను మరమ్మత్తులు చేయడం వల్ల నాగారం చెరువులోకి పుష్కలంగా నీరు చేరి దాదాపు రెండు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఆనాటి స్వర్గీయ రుద్రంగి గ్రామ సర్పంచ్ చేలుకల గంగరాజయ్య, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు కలిసి రెండు గట్ల వాగును గత 20 సంవత్సరాల క్రితం పరిశీలించారని. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు మేరకు అట్టి రెండు గట్ల వాగును అధికారులు నాయకులకు పరిశీలించారు. జాయింట్ సర్వే ఫారెస్ట్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జాయింట్ సర్వే జరిపించి కావలసినటువంటి నిర్మాణం గురించి తగిన ఎస్టిమేట్లు వేయించి ఎమ్మెల్యేకి ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. చెక్ డ్యాములు, కాలువలు, బ్రిడ్జి మరమ్మత్తుకు గాను కావలసి నటువంటి ఎస్టిమేట్లను వేయాల్సిందిగా కోరారు. రెండు గట్ల వాగు కాలువ తీసి మరమ్మతు చేసి చెక్ డాం పూర్తిగా నిర్మించి నాగారం చెరువులోనికి కాలువ ద్వారా నీరు వచ్చే విధంగా చేయాలని ఇరిగేషన్ అధికారులు ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఇట్టి చెక్ డ్యాములు, బ్రిడ్జి, కాలువలు నిర్మాణానికి దాదాపు 50 లక్షల రూపాయల నిధులు అవసరమవుతాయని అట్టి నిధులను తక్షణమే మంజూరు చేసి రైతులకు త్రాగునీరు అందే విధంగా కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రైతుల పక్షాన విన్నవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ ప్రశాంత్, ఏఈ నవీన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, కాంగ్రెస్ నాయకులు ఎర్రం గంగా నరసయ్య, కేసిరెడ్డి నర్సా రెడ్డి, గండి నారాయణ, ఇప్పమహేష్, లింగంపల్లి నరసయ్య, సిరికొండ రవి పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నేతలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా 15 రోజులపాటు బిజెపి నేతలు సేవా పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వేములవాడ విలీన గ్రామం శాత్రాజ్ పల్లి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలుచోట్ల చెత్త ను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కోలా కృష్ణ స్వామి రేగుల మల్లికార్జున్, పిన్నింటి హన్మండ్లు, బిళ్ళ కృష్ణ, గుడిసె మనోజ్, కుమార్ కొన్నాల రఘుపతి, దాసరపు నాగరాజు, రేగుల రాజ్‌కుమార్, వాసం మల్లేశం యాదవ్, నేరెళ్ల సాయి, రేగుల శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# పోషణ మాసం కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ**

చందుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



ఐసిడిఎస్, అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు, చందుర్తి మండలం మర్రిగడ్డ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ రెండు సంవత్సరాల లోపు పిల్లల యొక్క తండ్రులకు పౌష్టికాహారం పైన వంటల చేపించి వారిచే పౌష్టికాహార తయారు చేసి అందించారు, మొదటి 1000 రోజుల బిడ్డ యొక్క పెరుగుదల అభివృద్ధి కి ఎంతో ముఖ్యమని సూచించారు పోషకాహార లోపంతో ఏ బిడ్డ కూడా బాధపడకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో పోషణ మాసం ప్రతి గ్రామంలో ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను గర్భవతులు, బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి పిల్లల తల్లులు

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

చందుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన పురస్కరించుకుని చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో సేవ పక్షం (సేవ పక్వాడా)కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు, ఈ సందర్భంగా అధ్యక్షులు విజయేందర్ మాట్లాడుతూ జిల్లా బిజెపి కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చందుర్తి మండలంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అన్నికార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు లోకోజి సతీష్, నాయకులు మట్కాం మల్లేశం, పత్తిపాక శ్రీనివాస్, చిలుమల హనుమయ్య చారి. పాటి సుధాకర్, కొక్కుల నరేష్, రాజశేఖర్. బోరిగయ తిరుపతి, జలగం శ్రీనివాస్, తోట శంకర్, దుర్శట్టి రాజు, మూదపల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవన్ ముందు టిబిజికెఎస్ ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు 35 లాభాల వాటాని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముట్టడిరచి, ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కెసిఆర్ తన ప్రభుత్వ హయంలో సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించి ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాక కార్మికులందరూ ఆందోళనలో ఉన్నారన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అన్యాయం తలపెట్టే చర్యలకే పాల్పడుతున్నదని అన్నారు. హక్కులను ఇవ్వకుండా ఉన్న హక్కులను సైతం పోగొట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అన్నారు.ఇదే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితిలో చూస్తూ టిబిజికెఎస్ ఊరుకోదని, తప్పకుండా సింగరేణి కార్మిక



వర్గాన్ని మొత్తం ఏకం చేసి బొగ్గు ఉత్పత్తిని స్తంభింప చేసి హక్కులను సాధించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపు కృష్ణ, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, పర్లపల్లి రవి, కుసన వీరభద్రం, మంగీలాల్, అన్వేష్, బండి రమేష్, నాగెలి సాంబయ్య, బడితెల సమ్మయ్య, గడప రాజయ్య తదితరులున్నారు.

## బురదమయంగా మారిన రుద్రంగి బస్టాండ్

రుద్రంగి ప్రభాతవార్త:



బురదమయంగా మారిన రుద్రంగి బస్టాండ్ ప్రాంతం. శుక్రవారం కురిసిన వానకుగుంతల నిండా వర్షపు నీరు చేరడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు మండకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంతో పాటు రెవెన్యూ కార్యాలయం ముందు రోడ్డు గుంతలు పడి బురదయంగా మారింది.కొన్ని నెలలుగా ఆర్టీసీ బస్టాండ్లోకిబస్సులు వస్తున్నాయి. బస్టాండ్లో సరైన వసతులుఅధికారులు కల్పించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు వర్షపు నీరు చేరడం ఆర్టీసీబస్టాండ్ ప్రాంతంలో గుంతలు ఏర్పడి బురదమయంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.గుంతలు పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు స్పందించితగిన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు.

## జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో గత పది సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని, ఎఐటియుసి సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత కార్మికుల పెండిరగ్ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యంతో జరిగిన మూడు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో దాదాపు 28 డిమాండ్‌లను చర్చించగా 14 డిమాండ్‌లను అంగీకరించిన యాజమాన్యం ఆరు నెలలు గడిచినా ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్‌లు జారీ చేయలేదని అన్నారు. సింగరేణికి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం వాటా త్వరగా చెల్లించాలని, అంగీకరించిన డిమాండ్లపై సర్క్యులర్‌లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపు నిస్తామని హెచ్చరించారు. ధర్నాలో నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, ఆరెల్లి పోశం, మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, భోగ సతీష్ బాబు, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, సయ్యద్ సోహేల్, పెర్క మహేందర్, దొంత సాయన్న, గండి ప్రసాద్, చెప్యాల భాస్కర్ తదితరులున్నారు.

## నిధుల మంజూరుపై హర్షం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని తారుపల్లి మిర్జంపేట్ నక్కల వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు 1 కోటి 55 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య లు హాజరయ్యారు. మిర్జంపేట తారుపల్లి గ్రామస్తులతో పాటు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ తారుపల్లిమిర్జంపేట్ నక్కల వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణం దశబ్దల కళ అని అన్నారు.వర్షాకాలంలో నక్కల వాగు ఉధృతంగా ప్రవహిస్తే తారుపల్లి,మిర్జంపేట్ గ్రామాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విన్నవించు చుకున్న కూడా పట్టించుకోలేదని ఎమ్మెల్యే విజయరమణారావుకు ప్రత్యేక చొరవతో హై లెవెల్ వంతెన నిర్మాణానికి 1 కోటి 55 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హై లెవెల్ వంతెనతో గ్రామాలకు రాకపోకల తో పాటు మిర్జంపేట సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య యాదవ్, నాయకులు సబ్బని రాజమల్లు, మాదాసి సతీష్, పోలసాని సునీల్ రావు ,పోచల సదానందం, మొగిలి సదానందం, మూడెత్తుల సంపత్, ఎలగొండ రవి, దోబిల సంపత్, అజయ్, తదితరులు ఉన్నారు.

## ప్రతిభ కనబరిచిన క్రిసెంట్ విద్యార్థులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఈనెల 16 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీలలో క్రెసెంట్ స్కూల్ 9వ తరగతికి చెందిన రూతిక, కృష్ణప్రియ, లాస్య పల్లవి అథ్లెటిక్స్ లో బంగారు పతకాలు సాధించారు. విద్యార్థుల ప్రతిభ గుర్తించి ఎఎస్ఐ నీలిమ,క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ అయ్యాజ్, పాఠశాల సీఈవో తహబిల్లల్, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జమీర్ లు విద్యార్థుకు మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ నీలిమ మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలం నుండి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులు రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీసెంట్ ఇంచార్జ్ జాఫర్, పి ఈ టి నాజీమ్, ఉపాధ్యాయుడు రాజా వీరు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం చేపట్టాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

-జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి ఈ విసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఓటర్ల జాబితాను, 2025 ఓటర్స్ జాబితాతో కంపేర్ చేసుకోవాలని, ఈ రెండు జాబితాలో కామన్‌గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమ్మోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇఆర్ఓ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసీల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ విభాగం విజయ్, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుంది


బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ శ్రీనివాస రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని బిజెపి నూతన జిల్లా మీడియా కన్వీనర్ వెల్గంపల్లి శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు సహకరిస్తానని అన్నారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 30యేళ్ళుగా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన తనను గుర్తించి మీడియా కన్వీనర్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన సంతోషం వ్యక్త పరిచారు. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జర్నలిస్టులందరికీ తెలియజేసేందుకు పాటుపడతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పదోన్నతిపై పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిగా వచ్చిన ఎం.రవీందర్‌ను జిల్లా టిఎన్‌జిఒ అధ్యక్షుడు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో కార్యవర్గం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, మొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగస్తులందరూ నిబద్ధతతో పని చేస్తూ అధికారులకు అన్ని కార్యక్రమాలలో సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు శ్రీధర్, రాజేష్, పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సంపత్, వెంకటస్వామి, సత్యానారాయణ, సంతోష్, అంజయ్య, శ్రీను తదితరులున్నారు.

## ఆరోగ్యం, స్వచ్ఛత మనందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: శుక్రవారం కలెక్టరేట్లో స్వచ్ఛత హి సేవా పక్షోత్స వాల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్యం స్వచ్ఛతను పాటిచడం మనందరి బాధ్యత అందుకే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు.ఎవరి కుటుంబం పరిధిలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దాదాపు దరిచేరవని తెలిపారు.ప్రతి గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్ర తతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి అన్నారు.

# డిప్యూటేషన్ రద్దు చేసి పాఠశాలలోనే యధావిధిగా కొనసాగించాలి

ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్న తల్లితండ్రులు, విద్యాభిమానులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



ప్రత్యక్ష దైవం గురువు అని జీవితానికి పరమార్థం చూపి సరైన మార్గంలో నడిపిస్తూ ఉంటారనీ, అందుకే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు గురువులకు మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంటుందనడానికి కొత్తపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బి .తిరుపతి లాంటి ఉపాధ్యాయుడు తమకు దొరకడం ఎంతో అదృష్టంగా భావించారు. గ్రామస్తులు కానీ అలాంటి ఉపాధ్యాయుల చివరికి డిప్యూటేషన్ పై, వేరే పాఠశాలకు బదిలీ అయ్యి వెళ్లిపోతున్నారని తెలిసి గ్రామస్తులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మూడు సంవత్సరాల క్రితం బి.తిరుపతి అనే మ్యాథ్స్, ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుడు బదిలీపై వచ్చి. విధుల్లో చేరినప్పటి నుండి అందరిలా కాకుండా అప్పటి వరకు పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి అహర్నిశలు పాటుపడి ముప్పై నుండి నలబై వరకు ఉండే విద్యార్థుల సంఖ్యను 101కు పెంచడం లో ముఖ్య భూమిక పోషించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేయడంతో ఆనతికాలంలోనే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులలో సదరు ఉపాధ్యాయుడు తిరుపతిపై ప్రత్యేక అభిమానం కలిగింది. ఈ క్రమంలోనే డిప్యూటేషన్ పేరుతో తిరుపతిని వెల్దుర్తి గ్రామానికి బదిలీ చేశారు. దీంతో కొత్తపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు, ఉపాధ్యాయుడుతిరుపతి నీ అధికారులు బదిలీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు వెనకాడుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంపొందించి గ్రామ పాఠశాలకు ప్రత్యేక స్థానం కల్పించిన ఉపాధ్యాయుడు తిరుపతిని బదిలీ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి బదిలీనీ నిలుపుదల చేయాలని మండల, జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్నారు. కొత్తపేట గ్రామంలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 101 మంది ఉండగా తిరుపతిని బదిలీ చేయకముందు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేవారని, ఇప్పుడు ఉపాధ్యాయుడు తిరుపతి డిప్యూటేషన్‌తో కేవలం నలుగురూ ఉపాధ్యాయులతో పాఠశాలలో విద్యను ఎలా బోధిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆధికారులు స్పందించి తిరుపతి ని కొత్తపేట గ్రామంలో యధావిధిగా కొనసాగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు గ్రామస్తులు కోరుతున్నారు.

# క్షేత్రాభివృద్ధి కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ నిరంతర కృషి

ధర్మపురి, ప్రభాతవార్త:

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తో పాటు ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ధర్మపురి దేవాలయాన్ని యాదగిరి నరసింహస్వామి దేవస్థానం మాదిరి అభివృద్ధి చేయడానికి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లారని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం భక్తులు సైతం సహకరించాలని కోరారు. దేవాలయ సమీపంలో ఉన్న 15 కుటుంబాలు తమ ఇళ్ల స్థలాలను ఆలయానికి అప్పగించేందుకు అంగీకరించారని ఇట్టి విషయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ చూపారని, అలాగే వారి ఇండ్ల మార్కెట్ విలువ కంటే ఎక్కువే ఇప్పించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. నరసింహ స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం, కోనేరు అభివృద్ధి కోసం ప్రతిపాదనలు



పంపించడం జరిగిందని తెలిపారు. మంత్రి కృషితో ఇటీవల రూ. 5 కోట్ల నిధులతో వసతి గృహంపై అదనపు గదులు నిర్మించడం జరిగిందని, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, స్వామి వారి పుట్ట బంగారం కోసం వేదిక నిర్మాణం, నాగమయ్య నిర్మాణం పూర్తయిన విషయం తెలిసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మహేందర్, శ్రీధర్, రవీందర్,గణేష్,పోషన్న, తిరుపతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిపిఆర్ పై శిక్షణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సిబ్బంది కి సిపిఆర్ పై శిక్షణ ఇచ్చారు. సిపిఆర్ ద్వారా మనిషి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. కార్డియాక్ అరెస్టుకు గురైన వ్యక్తిని సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చు అని ట్రైనర్ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నరేష్, మెడికవర్ ఆసుపత్రి హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, చంద్రశేఖర్, మహేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి తహాశీల్దారుగా ఆనంద్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**ప్రభాతవార్త,పెగడపల్లి:** పెగడపల్లి తాసిల్దారుగా ఆనంద్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పెగడపల్లి తాసిల్దారుగా పనిచేసిన రవీందర్ నాయక్ సస్పెండ్ కాగా మేడిపల్లి నయాబ్ తాసిల్దార్ ఆనంద్ కుమార్‌కు పెగడపల్లి తాసిల్దారుగా పూర్తి బాధ్యతల అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.



## విజయవంతంగా ముగిసిన మండల పాఠశాల క్రీడా పోటీలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న మండల పాఠశాల క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. క్రీడాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి సులోచన తెలిపారు. గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మాకే నాంపే ఏక్ పేడ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మాకే నాంపే ఏక్ పెడ్ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మోడల్ స్కూల్లో శుక్రవారం ప్రిన్సిపల్ సుంకరి రవి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వన మహోత్సవం అనేది చెట్లను నాటడం మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఒక కార్యక్రమం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు



ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. చెట్ల ప్రాముఖ్యత గూర్చి విద్యార్థులకు వివరించారు. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి,స్వచ్ఛమైన గాలిని అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ధర్నాను విజయవంతం చేయాలి

జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు లక్ష్మక్క

గొల్లపల్లి, ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోనీ ఎస్పిడి ఆఫీసు వద్ద ఈ నెల 22 నిర్వహించే కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ధర్నాను విజయవంతం చేయాలనీ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గొర్రె లక్ష్మక్క పిలుపునిచ్చారు. చలో ఎస్పిడి ఆఫీస్ కరపత్రాన్ని గొల్లపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ న్యాయమైన ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి పరిభారాన్ని తగ్గించాలని కనీస వేతనం అందజేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు అనుగుణంగా సిబ్బందిని పెంచాలని పెండింగ్ వేతనాలు అందజేయాలనీ కోరారు. విధి నిర్వ హణలో చనిపోయిన వారికి పది లక్షల రూపాయలు అందజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని మల్లన్న పేట గ్రామంలో లయన్స్ క్లబ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ప్రారంభించారు. కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు 85 హాజరు కాగా పరీక్షలు నిర్వహించి ఇందులో 50 మందిని కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మెన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, సభ్యులు నిశాంత్ రెడ్డి,భీమ సంతోష్, వెంకటస్వామి, బల భక్తుల కిషన్, గంగారెడ్డి, బోల్లం రమేష్, తాడూరి సత్యనారాయణ, సంపత్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయంలో ఈ నెల 22 నుంచి దేవీ నవరాత్రుత్సవాలు ప్రారంభం

- 11 రోజుల పాటు ఉత్సవాలు
- 1న తెప్పోత్సవం, 2న ఆయుధ పూజ
- ఉత్సవాలకు ముస్తాబవుతున్న రాజన్న ఆలయం

వేములవాడ, ప్రభాతవార్త:





దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 22 నుంచి 11 రోజుల పాటు శ్రీ దేవీ శరన్నవరాత్రుత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సంవత్సరం ఒక రోజు ఎక్కువ రావడంతో 11 రోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 2 వరకు నిర్వహించే ఉత్సవాలను ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సవాలకు ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. ఉత్సవాలకు రాజన్న ఆలయం ముస్తాబవుతోంది. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారు, ఆలయ ప్రాంగణంలో మహిషాసుర మర్దిని ఆలయం ఉండటంతో శ్రీ దేవి శరన్నవరాత్రులకు వేములవాడ రాజన్న ఆలయంలో ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నవరాత్రులలో ప్రతి రోజూ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించుకునే ఆనవాయితీ అనాదిగా ఉంది. ఆలయంలో సత్య పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, అఖండ దీపారాధన, శ్రీ రాజరాజేశ్వరీ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పార్వతి దేవికి తొమ్మిది మంది భక్తులు ప్రతి ఉదయం, సాయంత్రం శ్రీ దుర్గా సూక్త ద్వారా మహాభిషేకాలు నిర్వహిస్తారు. 12 మంది బ్రహ్మచారులతో గాయత్రి జపములు, ఐదుగురు ఋుత్వికులచే లలితా సహస్రనామ స్తోత్ర సహిత ఉపచార పూజలు, అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలు...

మొదటి రోజున శైలిపుత్రి అలంకారం, 23వ తేదీన బ్రహ్మచారి అలంకారం, 24వ తేదీన చంద్రగంట అలంకారం, 25వ తేదీన కూష్మాండ అలంకారం, 26వ తేదీన కుష్మాండ అలంకారం, 27వ తేదీన స్కందమాత అలంకారం, 28వ తేదీన కాత్యాయని అలంకారం, 29వ తేదీ కాళరాత్రి అలంకారం, 01వ తేదీన సిద్ధిధాత్రి దేవి అలంకారం, 02వ తేదీ దసరా పర్వదినం గురువారం మహాలక్ష్మి దేవి అలంకారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించనున్నారు. 1వ తేదీన ఆలయ ధర్మగుండంలో తెప్పోత్సవం నిర్వహిస్తారు. 2వ తేదీ దసరా రోజున ఆలయంలో ఆయుధ పూజ అనంతరం భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. మహాలక్ష్మి ఆలయం, జమ్మి చెట్టు వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయంలో నిత్య దేవి భాగవతం, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, రాత్రి తొమ్మిది గంటలకు నిషి పూజ అనంతరం ఏకాంత సేవ కార్యక్రమంతో నవరాత్రులు ముగుస్తాయి. నవరాత్రుల సందర్భంగా బాలా త్రిపుర సుందరి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులకు పూజలు చేసుకునే అవకాశాన్ని అధికారులు కల్పిస్తారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది నిర్బంధ పాలన



-లాభాల వాటా అడిగితే అక్రమ అరెస్ట్‌లా
-మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదు... నిర్బంధ పాలన అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి కార్మికుల లాభాల వాటా బోనస్ ప్రకటించాలని సిఅండ్ఎండికి వినతి పత్రం ఇచ్చేందుకు టిబిజికెఎస్ పిలుపునివ్వగా, టిబిజికెఎస్ నాయకులు మాదాసి రామ్మూర్తి, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాస్, వడ్డేపల్లి శంకర్, ఆయిలి శ్రీనివాస్‌లను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు ఆరెస్ట్ చేశారు. దీంతో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వారికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లాభాల వాటాల చెల్లింపులపై సిఅండ్ఎండికి వినతి పత్రం ఇచ్చేందుకు పిలుపునిస్తే నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. 143 కోట్ల సింగరేణి సంస్థ నిధులను రేవంత్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. సింగరేణి కార్మికుల లాభాల వాటా, బోనస్ చెల్లింపులు సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకు ప్రకటించలేదని, గతంలో సిరిసిల్ల జిల్లాకు సింగరేణి నిధులను కేటా యిస్తే గగ్గోలు పెట్టిన వారు ఇప్పుడు సింగరేణి డిఎంఎఫ్‌టి నిధులు తెలంగాణ వ్యాప్తంగా కేటాయింపులు చేస్తే ఈ నాయకులు ఎందుకు నోరుమెదపడం లేదన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేసేందుకు కాంగ్రెస్, బిజెపిలు కుట్రలు చేస్తున్నాయన్నారు. ఎన్నికలు ముందు ఒక మాట, ఎన్నికలు అయ్యాక మరో మాట కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడుతుందన్నారు. 10 ఏళ్ల కెసిఆర్ పాలనలో సింగరేణి కార్మికులకు లాభాల వాటా, బోనస్‌లు సకాలంలో చెల్లింపులు జరిగాయని, రేవంత్ పాలనలో సింగరేణి కార్మికులకు కష్టాలు పడుతున్నారన్నారు. మరో మూడేళ్ళు మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, రాబోయేది కెసిఆర్ పాలనేనని, సింగరేణి నిధులను దుర్వినియోగం పాల్పడినా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెవి.రాజు, నారాయణదాసు మారుతి, సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ, రామరాజు తదితరులున్నారు.

# బూత్ స్థాయి సిబ్బందికి ఎన్నికలపై అవగాహన ఉండాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓజగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారి సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిం చారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ దూర దృష్ట్యా మాద్యమం లో పాల్గోన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు.

బీహార్, మహా రాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నా రు. ప్రతి అసెంబ్లీ నియోజ కవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్‌గా ˇమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్టుపెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్, శ్రీనివాస్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినిత్యం విద్యార్థులచే సాధన చేయించాలి

-పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా శ్రద్ధ తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రభాతవార్త కోనరావుపేట:



పాఠశాలలోని విద్యార్థులకు ప్రతినిత్యం చదవడం, రాయడం సాధన చేయించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ప్రతీ తరగతి గది, అటల్ టింకరింగ్, తదితర ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులకు ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టారు. మెరుగైన రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలని జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోక్సో యాక్ట్, జువెనల్ జస్టిస్ యాక్ట్‌పై పోలీస్, సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలపై లైంగిక దాడుల చేసే క్రూరులను అత్యంత కఠినంగా శిక్షిస్తూ వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పోక్సో యాక్ట్ ప్రవేశ పెట్టిందని అన్నారు. పోక్సో యాక్ట్ బాధితులకు బాసటగా పనిచేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాదక ద్రవ్యాల వినియోగ నష్టాలపై ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ఆటో వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిపి కరుణాకర్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఎసిపి కృష్ణ తదితరులున్నారు.

# స్వదేశీ టెక్నాలజీలు జాతీయ ప్రగతికి దోహదం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

శాస్త్రీయ పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన స్వదేశీ టెక్నాలజీలు జాతీయ ప్రగతికి, గ్రామీణ పరిశ్రమల ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. భారత స్వదేశీ ఆవిష్కరణలు, స్వావలంబన దిశగా సాధించిన విజయాలను ప్రతిబింబించేలా సెంట్రల్ సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో టెక్నాలజీ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సైన్స్ అండ్ టెక్నాలజీ స్టాండిరగ్ కమిటీతో కలిసి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. పరిశోధన, పారిశ్రామిక అమలు, పాలసీ రూపకల్పన మధ్య బలమైన అనుసంధానం ఉండాలని, అప్పుడు మాత్రమే దేశ అభివృద్ధి వేగవంతమవుతుందని సూచించారు. గ్రామీణ పరిశ్రమలు, సాధారణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే టెక్నాలజీల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు.

